# సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 7 ఫిబ్రవరి 2025 : పేజీలు 8




గత ఏడాది ఏప్రిల్లో రేణుక మృతదేహం వద్ద విలపిస్తున్న తల్లిదండ్రులు

# చచ్చిపోతున్నారా.. చంపిపడేస్తున్నారా...?

- ఆత్మహత్యల నిరోధానికి అవగాహన కార్యక్రమాలు ఎందుకు ఏర్పాటు చెయ్యలేదు
- పిల్లలకైనా, పెద్దలకైనా అంత పెద్ద సమస్యలు ఏమొస్తున్నాయ్?
- కష్టం ఎవరిదైనా తొలగించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా?
- ఒక్క కేసులోనైనా పోలీసులు పురోగతి సాధించి ప్రెస్ మీట్ పెట్టారా?
- వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాల్సిందే!



నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘం నాయకులు

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: రాజంపేట శివార్లలోని బోయినపల్లి వద్దనున్న అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాల(డీమ్డ్ యూనివర్సిటీ) విద్యార్థులు ఆరు నెలలకో, ఏడాదికో ఒకరైనా చనిపోతూనే ఉన్నారు. తాజాగా బుధవారం మరో విద్యార్థిని మేజర్ న్యూస్ తనువు చాలించింది. ఉరేసుకుని చనిపోయిందని చెబుతున్నారు. మధ్యాహ్నం చనిపోతే రాత్రి లదాకా విషయాన్ని దాచి పెట్టడం, ఆమె ముక్కుల్లోంచి రక్తం కారడం అనుమానాలను రేకెత్తిస్తోంది. అక్కడేదో జరుగుతోందని విద్యార్థి సంఘం మిగతా 2లో





# ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

-శ్రీ.శ్రీ.శ్రీ భోగాంజనేయ స్వామి దర్శనం అదృష్టం,,

-రథోత్సవానికి హాజరైన తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

-భోగాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు,,,

అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్: శ్రీశ్రీశ్రీ భోగాంజనేయ స్వామినీ దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని, స్వామి వారి దయతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాజంపేట టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు.గురువారంనందలూరు మండలం,కుంపిణీ పురం గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ భోగాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరై ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని చమర్తి జగన్ మోహన్ రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు నిర్వహించిన రథోత్సవాన్ని బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు తో కలిసి పూజలు నిర్వహించి కొద్దిసేపు భక్తులతో కలిసి రథాన్ని లాగారు. వేద పండితులు వేదమంత్రాలతో స్వామివారి శాలువా వేసి పూలమాలలతో ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.అంతకుముందు గ్రామంలో పర్యటించిన ఆయనకు మిగతా 2లో

# పాడి రైతులకు వరం..! పశు ఆరోగ్య శిబిరం..!!

- ◆ జిల్లాలో 715 పశు వైద్య శిబిరాల నిర్వహణ
- ◆ 8,08,492 ఆవులు, గేదెలు, దూడలు, గొర్రెలు మేకలకు డీ వార్మింగ్
- ◆ 52,867 పశువులకు వ్యాధి నివారణ చికిత్సలు
- ◆ 11,423 కోళ్లకు వాక్సినేషన్

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్:** పాడిపంటలు... పశువులతో కళకళలాడినప్పుడే ఏ ప్రాంతమైన సుభిక్షంగా ఉంటుంది. రైతులు ఆనందంగా ఉంటారు. పాడి రంగంలో అభివృద్ధి సాధించాలంటే... పశువులు ఆరోగ్యంగాను, పుష్టిగాను ఉండాలి. తద్వారా ఉత్పాదకత పెరిగి అభివృద్ధి సాధ్యం అవుతుంది. రైతుల శ్రేయస్సు పట్ల అత్యధిక ప్రాధాన్యత ఇచ్చే మన కూటమి ప్రభుత్వం.. ఇప్పటికే గ్రామాలలో మినీ గోకులాలను నిర్మిస్తూ పశువుల ఆరోగ్య సంరక్షణ చర్యలు చేపట్టింది. అంతేగాక మరొక ముందడుగు వేసి పాడి పరిశ్రమను గాడిన పెట్టేందుకు జాతీయ పశు వ్యాధి నివారణ పథకం కింద పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా పశు ఆరోగ్య శిబిరాలను ప్రభుత్వం చేపట్టింది. పశువులకు అనారోగ్య సమస్యలు వచ్చినా... ఆవులు, గేదలు గర్భంతో ఉన్నప్పుడు ఏ ఇబ్బంది వచ్చినా రైతులకు కంటి మీద కునుకుండదు. మూగ జీవులు సైతం తమ బాధను వ్యక్తపరచలేక తీవ్రక్షోభను అనుభవిస్తాయి. అనారోగ్య పశువులను.. పశు వైద్యశాలలు ఉన్న ప్రాంతాలకు తరలించేందుకు రైతులు నానా తంటాలు పడతారు. వాహనాలలో అధికంగా ఖర్చులు వెచ్చించి పశువులను తీసుకెళ్లి చికిత్స చేయిస్తారు. రైతు సోదరుల ఇబ్బందులను గమనించిన ప్రభుత్వం పశువులను ఎక్కడికో తీసుకెళ్లాల్సిన అవసరం లేకుండా.. వెటర్నరి వైద్యుల బృందం స్వయంగా గ్రామాలకు వచ్చి మూగజీవాల బాగోగులు చూసేందుకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలని నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లాలోని 30 మండలాలలోని గ్రామాలలో జనవరి 20 నుండి 31 వరకు పశుసంవర్ధక శాఖద్వారా మిగతా 2లో







## విక్కీ దేవేంద్ర లాంటి మంచి వ్యక్తిని కోల్పోయాం



**రాయచోటి రూరల్ మేజర్ న్యూస్:** రాయచోటి మాసాపేటకు చెందిన విక్కీ దేవేంద్ర గుండెపోటుతో మృతిచెందడం చాలా బాధాకరమని ఏపీసీసీ జనరల్ సెక్రెటరీ ఎస్ అల్లా బకాష్ అన్నారు. మృతుని తండ్రి రెడ్డన్న తనకెంతో ఆప్తుడని తన కళ్ళముందే కుమారుడు మృతి చెందడం చాలా బాధాకరమని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన విక్కీ దేవేంద్ర కుటుంబానికి ఆయన ప్రగాఢ సంతాపాన్ని తెలియపరిచారు.

## వీరబల్లి మండల తహసిల్దారగా వెంకటేష్



**వీరబల్లి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండల తాసిల్దార్ గా వెంకటేష్ గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన సంబేపల్లి మండలంలో పనిచేస్తూ ఇక్కడ బదిలీ మీద వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న తాసిల్దార్ శ్రావణి అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లినట్లు ఆమె తెలిపారు.

## ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి





**(మొదటి పేజీ తరువాయి)** గ్రామస్తులు బాండ్ వాయిద్యాల మధ్య పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య,మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, పార్లమెంట్ అధికార ప్రతినిధి అమ్మినేని అజయ్ కుమార్,చింతకాయలపల్లి సర్పంచ్ చుక్కా యానాది,జెసిబి భాస్కర్,గణపతి సుధాకర్,పోత్తపి భాస్కర్,విట్లాచారి స్వామి,తుంటి ఆంజనేయులు,గోపాల్ రాజు, పూలపత్తూరు మల్లికార్జున రాజు,గంగనపల్లి శ్రీనువాసులు,మీసాల శ్రీను,నువ్వుల శివయ్య,ఆర్.సతీష్ రాజు,తేజాల ఆనంద్,జగదాభి పాండురాజు,పరశురాం నాయుడు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆదివాసీ ఎరుకల సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్గా కుమారి జగన్నాథం గౌరీ



**కలికిరి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీఆదేశాల మేరకు ఆదివాసీ ఎరుకల హక్కుల కొరకు మరియు అణగారిన ఎరుకల హక్కుల సాధన కొరకు మేము సైతం ముందు వరుసలో ఉంటామని మాతో కలిసి ప్రయాణం చేయడం కోసం అన్నమయ్య జిల్లా కలికిరి వాస్తవ్యులు కుమారి జగన్నాథం గౌరీ(ఉమెన్ పోలీస్)ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ ఎరుకలసేవా సంఘం రాష్ట్ర మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ గాఏకగ్రీవంగా నియమించడం జరిగిందనిరాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ శంకరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభినందిస్తున్నటువంటి వారికి ముఖ్యంగా గుంటూరు, బాపట్ల, పల్నాడు, చిత్తూరు, తిరుపతి,కృష్ణా,ఎన్టీఆర్, తూర్పు గోదావరి జిల్లాల, కమీటీల తరుపున హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు అభినంధనలుతెలిపారు. మీకు ఏకలవ్యుని ఆశీస్సులు కలగలని కలియుగ దైవం శ్రీ వేంటేశ్వరస్వామి ఆశీస్సులు కలగలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

# చచ్చిపోతున్నారా.. చంపిపడేస్తున్నారా?

**(మొదటి పేజీ తరువాయి)**నాయకులు బలమైన అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. యాజమాన్యం ఫీజుల విషయంలో విద్యార్థులను బాగా ఇబ్బంది పెడుతుందని, డ్రగ్స్ వాడకం విపరీతంగా ఉందని వాళ్లు చెబుతున్నారు. విద్యార్థులు కొట్టుకోవడం, స్థానికులకు, విద్యార్థులకు మధ్య గొడవలు జరగడం ఇటీవల ఎక్కువైంది. ఈ మధ్యకాలంలోనే విద్యార్థులు కొట్టుకునే వీడియోలు కూడా సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. ఆ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల సమయంలో విద్యార్థులు కొట్టుకున్నా యాజమాన్యం పట్టించుకోలేదని కూడా ఆరోపణలున్నాయి. పిల్లల్లో ఆత్మస్థైర్యం దెబ్బతిని ఆత్మహత్యలు చేసుకుంటున్నారా? మనస్పర్థలు, కక్షలు, కార్పణ్యాలతో తోటి పిల్లలే చంపేస్తున్నారా, తమ అవసరాలకు పలకలేదనో, అక్రమాలపై నిలదీస్తున్నారనో కళాశాల, హాస్టల్ యాజమాన్యాలు కలిసి హత్యలకు పాల్పడుతున్నాయా? యాజమాన్యంపై కుట్రపన్ని మరెవరైనా అవకాశం దొరికినప్పుడు చంపి పడేస్తున్నారా? నిజంగా ఇంతమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటే వాళ్లల్లో ధైర్యం నింపడం కోసం యాజమాన్యం అవగాహన సదస్సులు ఏర్పాటు చేయకుండా ఎందుకు కళ్లు మూసుకుని వ్యవహరిస్తోంది. కారణం ఏదైనా విద్యార్థుల మరణాలకు ఇకనైనా చరమగీతం పాడాలి. ఈ విషయంలో యాజమాన్యం, పోలీసులు, ప్రభుత్వం చిత్తశుద్ధితో కలిసి చర్యలు తీసుకుంటే ఈ సమస్యకు చక్కటి పరిష్కారం లభిస్తుంది. ఈ నేపథ్యంలో సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని విద్యార్థి సంఘాలు సంయుక్తంగా చేస్తున్న డిమాండును ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి.

### పది నెలల్లో ముగ్గురు విద్యార్థులు

బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్న అనంతపురం జిల్లాకు చెందిన అఖిల మరణంతో ఈ యూనివర్శిటీలో ఏడాది తిరగకుండానే ముగ్గురు విద్యార్థులు అసువులు బాసినట్లయింది. ఎంసీఏ ఫస్టియర్ విద్యార్థి అయిన కడప జిల్లా పోరుమామిళ్లకు చెందిన పవన్ కళ్యాణ్ గత ఏడాది ఆగస్టులో(ఆరు నెలల ముందు) రైలు పట్టాలపై శవమై కనిపించాడు. ఏప్రిల్లో నంద్యాలకు చెందిన రేణుక అనే విద్యార్థిని గత ఏడాది ఏప్రిల్లో(నాలుగు నెలల క్రితం) ఊపిరి హాస్టల్లోనే ఆగిపోయింది. తమ కూతురు ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని, యాజమాన్యమే హత్య చేసిందని గొల్లమన్నారు. విద్యా ర్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. ఈ విశ్వవిద్యాలయం ఆత్మహ త్యలకు నిలయమైందని దుమ్మెత్తిపోశాయి. ఇక్కడి వరుస మరణాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని కూడా డిమాండ్ చేశాయి.

### ఇతర కోణంలోనూ దర్యాప్తు చేయాలి

ఉరి వేసుకున్నప్పుడు శ్వాస నాళం, కండరాలు దెబ్బతినడం వల్ల శ్వాస ఆగిపోయి రక్త ప్రసరణ జరగదు. ఫలితంగా శరీరంలో రక్తం ప్రసరించదు. శ్వాస, రక్త ప్రసరణ ఆగిపోవడం వల్ల, మెదడు పనిచేయడం ఆగిపోతుంది. దీన్నిబట్టి చూస్తే ఉరేసుకుని మరణిస్తే ముక్కులో రక్తం వచ్చే పరిస్థితులు చాలా చాలా అరుదుగా ఉంటాయి. అయితే విద్యార్థుల విషయంలో కాలేజీకి మచ్చ ఏర్పడి ఉండటం వల్ల దీన్ని ఇతర కోణంలోనూ దర్యాప్తు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



### ఆత్మ హత్యల పై దర్యాప్తు జరగాలి

అన్నమాచార్య యూనివర్సిటీలో జరుగుతున్న ఆత్మహత్యలపై సమగ్ర దర్యాప్తు జరగాలని, అసలు విద్యార్థులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, అంత ఒత్తిడి ఎందుకు వస్తుంది, దీని వెనకున్న కారణాలు, గతంలో జరిగిన ఆత్మహత్యలకు యాజమాన్యం అధికారులు తీసుకున్న చర్యలు, వీటన్నిటిపై సమగ్ర దర్యాప్తు జరిగితే నిజానిజాలు బయటికి వస్తాయని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సర్వే పల్లి నరసింహ డిమాండ్ చేశారు.



### ప్రతి రోజు వివాదాలే,,,

అన్నమాచార్య యూనివర్సిటీ ప్రతిరోజు వివాదాలతో వార్తలకు ఎక్కుతుందని,ఎన్ని ప్రాణాలు పోతున్నా,ఎన్ని గొడవలు జరుగుతున్న, నిబంధ నలకు విరుద్ధంగా వ్యవహ రిస్తున్న ప్రభుత్వం పట్టించుకోక పోవడం బాధాకరమని, యూనివర్సిటీ కి ఎవరూ వ్యతిరేకం కాదని,యూనివర్సిటీ మాటున యాజమాన్య నిర్లక్ష్యం మూలంగా ప్రాణాలు పోతున్నాయని పిడి ఏస్ యు జిల్లా అధ్యక్షులు నేతి నాగేశ్వర తెలియజేశారు.

### ప్రాణాలతో పనిలేదు ఆధాయమే పరమావధి



అన్నమాచార్య యూని వర్సిటీ యాజమా న్యానికి విద్యార్థుల ప్రాణాల కంటే ఆదాయమే పరమావధి అని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పోలి శివకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజంపేట ప్రాంతంలో యూనివర్సిటీ వచ్చిం దని ఆనందపడాలో లేక ఇలా వరుసగా విద్యార్థుల ఆత్మహత్య చేసుకుంటున్నారని బాధపడాల అర్థం కావడంలేదని, ప్రతిరోజు ఏదో ఒక వివాదంతో రాజంపేట ప్రాంతం యూనివర్సిటీ పరిసర ప్రాంతాలకు సంబంధించి వివాదాలు వస్తూనే ఉన్నాయని, అలాగే యూనివర్సిటీ నిర్మాణం కూడా ఆక్రమణలతో నిండుకొని ఉండటంతో ప్రజలు ఈ యూనివర్సిటీ పై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని, గతంలో చాలామంది ఆత్మహత్యలు చేసుకున్న యాజమాన్యం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే ఆదాయం కోసం తప్ప విద్యార్థుల భవిష్యత్తు కోసం యాజమాన్యం కృషి చేయడం లేదని అర్థమవుతుందని, అందుకే అతి త్వరలో ప్రభుత్వ పెద్దలను కలిసి అన్నమాచార్య యూనివర్సిటీ పై సమగ్ర దర్యాప్తు చేసి చనిపోయిన వారిపై విచారణ తో పాటు వారి ఆక్రమణంలో ఉన్న భూములు పై కూడా ఫిర్యాదు చేయబోతున్నామని ఆయన తెలియజేశారు.

---

## పాడి రైతులకు వరం!... పశు ఆరోగ్య శిబిరం!!..

**(మొదటి పేజీ తరువాయి)**ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను విజయవంతంగా నిర్వహించారు. ఇందుకు గ్రామాల వారీగా అన్ని సన్నాహక ఏర్పాట్లతో పక్కగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. ఈ మేరకు జిల్లాలో 715 పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో పశువుల వ్యాధులను నియంత్రించడానికి, ఆరోగ్యాన్ని, ఉత్పాదకత పెంపే లక్ష్యంగా.. వెటర్నరీ డాక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లి ప్రతి పల్లెలో రైతుల ముంగిటనే ఉచితంగా పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేశారు. పశువులను పరిశీలించి వాటికి అవసరమైన చికిత్సలు అందించారు. ఇందులో భాగంగా నట్టలు, నులి పురుగుల నివారణ నిమిత్తం 8,08,492 ఆవులు, గేదెలు, దూడలు, గొర్రెలు, మేకలకు డీ వార్మింగ్ మందులు తాపించారు. ఎదకు రాని చూలు కట్టని పశువులకు గర్భకోశ వ్యాధులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా 52,867 పశువులకు అవసరమైన తేలికపాటి శస్త్ర చికిత్సలు కూడా చేశారు. ఈ పశు ఆరోగ్య శిబిరాల ద్వారా జిల్లాలో మొత్తంగా దాదాపు 29వేల మంది పాడి రైతులకు ప్రయోజనం చేకూరింది. పశు ఆరోగ్య సంరక్షణలో భాగంగా అన్ని గ్రామాలలో సామూహికంగా పశువులకు వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా వేశారు. 11,423 కోళ్లకు వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా అందజేశారు. మా గ్రామంలో జనవరి 25వ తేదీ పశు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. పశువుల డాక్టర్ మరియు పశు వైద్య సిబ్బంది మా గ్రామానికి జబ్బు పడిన మా ఆవులకు ఉచితంగా వైద్యం చేశారు. పశువులకు వచ్చే వ్యాధుల గురించి సకాలంలో టీకాలు వేయించడం ద్వారా వ్యాధుల నివారణతో కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. గతంలో పశు వైద్య సౌకర్యాలు లేక అంతంత మాత్రమే. పాడి రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న మా ముఖ్యమంత్రి కి, ప్రభుత్వానికి, మా వైద్యులకు రుణపడి ఉంటాం. :- **కే నాగరాణి, మహిళా రైతు, పెద్దపాళ్యం గ్రామం,**

**ములకలచెరువు మండలం**

### పశు వ్యాధులకు అధిక ఖర్చు మిగిలింది



ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసరించి జిల్లా నందలి అన్ని మండలాలలో మండలానికి రోజుకు 2 టీంల చొప్పున సరాసరి 60 పశు ఆరోగ్య శిబిరములు నిర్వహించడం జరిగింది. మూగజీవాల ఆరోగ్య పరీక్షల శిబిరాలకు రైతుల నుండి విశేష స్పందన లభించింది. మూగజీవాల ఆరోగ్యం పై రైతులందరూ అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో శాఖా పరమైన వివిధ పథకాలు, రాయితీ వివరాలపై అవగాహన కల్పించాము. శిబిరాల నిర్వహణలను ఆకస్మికంగా తనిఖీ చేసి సలహాలు సూచనలు సిబ్బందికి ఇచ్చాము. – **డాక్టర్ కె. గుణశేఖర పిళ్ళై, జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి, అన్నమయ్య జిల్లా.**

### పాడి రంగాన్ని కూడా.. పరిశ్రమగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి



పాడి రంగాన్ని కూడా.. పరిశ్రమగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో పశువులను ఆరోగ్యంగా ఉంచడం ద్వారా పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచేందుకు జిల్లా వ్యాప్తంగా 715 పశు వైద్య శిబిరాలను నిర్వహించాం. ఆవులు, గేదెలు, దూడలు, గొర్రెలు, మేకలు వ్యాధుల బారిన పడకుండా చికిత్సలు అందించడంతోపాటు అవగాహన కూడా కల్పించారు. సమీకృత దాణా వాడి ఎక్కువ పాలు దిగుబడి పొందాలని రైతులను కోరుతున్నాను.పాడి రైతులకు రాయితీపై ప్రభుత్వం రుణాలను అందిస్తోంది. ప్రభుత్వ ప్రోత్సాహకాలను, రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

**– జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

# మానవత్వం చాటుకున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

### సోషల్ మీడియాలో వచ్చిన పోస్టుకు స్పందించిన మంత్రి



**లక్కిరెడ్డిపల్లె మేజర్‌న్యూస్ :** లక్కిరెడ్డిపల్లి మండలం, లక్కిరెడ్డిపల్లె టౌన్ పరిసర ప్రాంతంలో షేక్ సుభాన్ భాష అనే వ్యక్తి అనాధగా తిరుగుతూ కాలికి గాయం ఏర్పడి ఈగలు వాలుతూ నడవలేని పరిస్థితిలో ఒక చెట్టు కింద కూర్చొని ఉన్నాడు. ఈ వ్యక్తిని చూసిన ప్రతి ఒక్కరు అయ్యో పాపం అనేటువంటి పరిస్థితుల్లో సుభాన్ భాష పడిపోయి ఉన్నాడు. కాగా సుభాన్ భాషను చూసిన ఒక వ్యక్తి ఫోటో తీసి అతని ఫోటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం జరిగింది. సోషల్ మీడియాలో వచ్చిన ఫోటోను రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చూసి తన హృదయం చలించిపోయి వెంటనే చెట్టు కింద పడి ఉన్న సుభాన్ భాషకు మెరుగైన వైద్యం అందించి అతనిని ఆదుకోవాలని మంత్రి గురువారం మండల నాయకులకు విజయవాడ నుంచి ఫోన్ చేసి తెలియజేయడంజరిగింది. దీంతోవెంటనే లక్కిరెడ్డిపల్లె మండల నాయకుల మదనమోహన్ అంబులెన్స్ పిలిపించి అతనిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రధమ చికిత్స నిమిత్తం మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ కు తరలించారు శుభాన్ భాషకు అన్ని వసతులు కల్పించామని మదనమోహన్ ఫోన్ ద్వారా మంత్రికి తెలిపారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్న వారినకి తమకు తోచిన సహాయం చేసి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. షేక్‌సుభాన్‌భాషా పై మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డితనమానవత్వాన్ని చాటు కోవడంతో పలువురు ప్రజా ప్రతినిధులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంతోగొప్పమనసున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి నియోజకవర్గానికి శాసనసభ్యులుగా ఉండడం తమ అదృష్టమని పలువురు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటరామరాజు ముక్తార్ అహ్మద్ టోస్ భాష తదితర నాయకులు పాల్గొన్నారు.

# వీరమహిళకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

### వైసిపి నాయకునీ వ్యాఖ్యలను ఖండించిన యల్లటూరు శ్రీనివాస రాజు




**రాజంపేట,మేజర్‌న్యూస్ :** నిజాయితీగా గొప్ప సిద్ధాంతాలతో బావితరాల భవిష్యత్తు కోసం జనసేన పార్టీని పెట్టారనీ ,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీని పార్టీ నాయకులను, వీరమహిళలను అనే అర్హత ఈ వైసిపి వారికి లేదనీ యల్లటూరు శ్రీనివాస రాజు తెలియజేశారు. రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయం (యల్లటూరు భవన్) నందు గురువారం రాజంపేట జనసేన నాయకులు, వీరమహిళలు జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు సూచన మేరకు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ రాజంపేట మండల నాయకులు కోలాటం హరికృష్ణ మాట్లాడుతూ ఈ నెల 2వ తేది పుంగనూరులో జరిగిన జనంలో జనసేన సభలో నిజాలు మా ట్లాడిన సుండుపల్లె వీరమహిళ రెడ్డిరాణి మాటలను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన సుండుపల్లె వైసిపి నాయకుడు రామస్వామి రెడ్డికి వాళ్ల పార్టీ అధికారం కోల్పోయినప్పటికీ వారికి మహిళలను గౌరవించే సాంప్రదాయం లేదని. రామస్వామి రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వీరమహిళ మావిళ్ల ఆదిలక్ష్మి మరియు బోనం అనిత మాట్లాడుతూ రామస్వామి రెడ్డి వీరమహిళ రెడ్డిరాణి కి వెంటనే క్షమాపణ చెప్పాలని ఇక మీదట జనసేన పార్టీ వీరమహిళల జోలికొస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీసర్పంచ్ ఈశ్వరయ్య, పట్టణనాయకులు మావిళ్ల రవి, నీటిసంఘం అధ్యక్షులు నారదాసు రామ చంద్ర, పెడకాల సుధాకర్, పత్తి నారాయణ, రాయపరాజు లక్ష్మీ పతి రాజు, మౌల, గాజుల కుళా యప్ప, పూల మురళి,ముత్యాల చలపతి, మావిళ్ల మల్లి, బండ్ల నాగరాజ, సారా రాజేష్, తిప్పాయపల్లె ప్రశాంత్, కార్తిక్, వంశీ, కరిముల్లా మరియు షబాన, కదిరిన్, పద్మ తదితరులు పాల్గొన్నారు

# మండల సర్వతోముఖాభివృద్ధికి బాటలు వేయండి

### – అధికారులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనలు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మండలంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా దిశానిర్దేశం చేశారు. గురువారం ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపిపి ఎర్రబల్లి రెడ్డెమ్మ ఆధ్వర్యంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామాలలో డ్రైనేజీలు,వీధిదీపాలు,సిమెంటు రోడ్లు, తాగునీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి కొరత లేకుండా చూడాలని,అందుకు తగిన కార్యాచరణ రూపొందించాలన్నారు. ప్రస్తుతం నిధులు కొరత ఉన్నప్పటికి, అభివృద్ధికి బాటలు వేద్దామ న్నారు. వివిధ శాఖలలో అసంపూర్తిగా మిగిలి పోయిన పనులు పూర్తిచేసి పురోగతి సాధించాల న్నారు. వచ్చే మండల సర్వసభ్య సమావేశానికి ఆయా శాఖ అధికారులు పూర్తిస్థాయి ప్రగతి నివేదికతో రావాలని సూచించారు. అనంతరం ఎంపీపీ రెడ్డెమ్మ మాట్లా డుతూ పంచాయతీల అభివృద్ధికి సర్పం చులు, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక ప్రజాప్రతి నిధులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఇప్పటికే మండలాన్ని అన్నివిధాల అభివృద్ధి చేయడం జరిగిందని,ఎమ్మెల్యే షాజహాన్ బాషా సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాజ్ మస్రూర్,మండల వ్యవసాయ అధికారి నాగప్రసాద్, ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి, ఈఓపిఆర్డీ సుకూర్, పంచాయతీ కార్యదర్శులు వైస్ ఎంపీపీలు రమణ,నందిని తాజ్,వెలుగు చంద్ర, సర్పంచులు సిద్ధల దీవేమారెడ్డి,ఈశ్వరయ్య,ఇతర సర్పంచులు, నాయకులు బెల్లె రెడ్డి ప్రసాద్,రాగినేని రఘుపతి నాయుడు,బీదం గురునాథ్ యాదవ్,జీవి నాయుడు, కంచర్ల మల్లికార్జున నాయుడు, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లు తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవు

### – దాసిరిపల్లి జయచంద్రా రెడ్డి హెచ్చరిక



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు గ్రామీణఅభివృద్ధి శాఖ జీవనోపాధుల వనరుల కేంద్రం నందు అధికారులతో ఫీల్డ్ అసిస్టెంట్ల ఉపాధి హామీ పథకాలు గ్రామాల్లో అమలుపై సమా వేశంలో దాసరిపల్లి జయచంద్ర రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో దాసరిపల్లి జయచంద్ర రెడ్డి దృష్టికి వచ్చిన సమస్యలు గ్రామాల్లో రైతులకు మరియు మిగిలిన ప్రజలకు ఉపాధి హామీ పథకాలు సరిగ్గా అమలు చేయట్లేదని మరియు గ్రామాల్లో ఉపాధి కల్పించవలసిన సేవలు ప్రజల వద్దకు సరిగ్గా తీసుకొని వెళ్లలేదని తమ దృష్టికి రావటంతో వెంటనే అత్యవసర సమావేశం నిర్వహించి ఫీల్డ్ అసిస్టెంట్లను ఆఫీసర్లను హెచ్చరించడం జరిగింది. కూటమి ప్రభుత్వం ఎంతో నీతి నియమాలతో పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళుతున్నారని గత ప్రభుత్వంలో లాగా ఇచ్చిన మాట నెరవేర్చకుండా ప్రజలకు మోసం చెయ్యట్లేదని,గత ప్రభుత్వంలో లాగా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టు అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్లు వ్యవహరించవద్దని ప్రజల కోసం ఏర్పరిచిన పథకాలను అందజేయకపోవడం ఇలా అసమర్ధత పనులు చేస్తే ఇకమీద ఊరుకునేది లేదని ప్రజల కొరకుతీసుకొచ్చినపథకాలను వారికోసం అందజేస్తున్న సేవలను ప్రజల్లోకి ఖచ్చితంగా తీసుకొని వెళ్లాలని లేనిచో ఇకమీదట కఠిన చర్యలు తీసుకోబడతాయని నాయకుల కోసం అధికారుల కోసం పనిచేయడం కాదు ప్రజల కోసం మీరు పనిచేయాలని,మీకు ఏదన్నా సమస్య ఉన్నట్లయితే ములకలచెరువు తెలుగుదేశం పార్టీ కార్యాలయంకి వచ్చి మీ సమస్యను చెప్పుకు న్నట్లయితే పరిష్కరిం పబడుతుందని,అలా కాకుండా మీ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే ఊరుకునేది లేదని అధికారులకు ఫీల్డ్ అసిస్టెంట్లను హెచ్చరించడం జరిగింది. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్లలో పర్ఫామెన్స్ తక్కువ ఉన్న వారికి మరికొద్ది రోజులు అవకాశం ఇస్తున్నామని, వారిపనితీరుని అభివృద్ధి చేసుకోవాలని పేర్కొన్నారు. ఈసమావేశంలో ఎంపీడీవో హరి నారా యణ, ఏపీడి మధు,ఏపీవోలు,సీసీలు పాల్గొన్నారు.

# పెంచలకోన మండల పూజ దీక్ష పూర్వక 10వ మహా పాదయాత్రకు హాజరైన ముక్కా వరలక్ష్మి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్:** రైల్వేకోడూరు మండలం వీపీర్ కండ్రిగ పంచాయతీ, అయ్యవారిపల్లి ప్రజలు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి మండల దీక్ష మహా పాదయాత్రకు హాజరైన ముక్కా వరలక్ష్మి .. మేళ తాళాలతో మంగళ వాయిద్యాల నడుమ ,కడపఅర్బన్‌డెవలప్మెంట్‌అథారిటీచైర్మన్‌రైల్వేకోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వర లక్ష్మికి ఘనస్వాగతం పలికిన కమిటీ సభ్యులు గ్రామప్రజలు, మహిళలు కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయుకులు, మహిళలు పాల్గొన్నారు.



# కాకినాడ జెన్‌టీయు కె ఇండోర్ స్టేడియంలో మొదటి ఎన్టీఆర్ మెమోరియల్ స్టేట్ తైక్వాండో చాంపియన్షిప్



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ మెమోరియల్ స్టేట్ తైక్వాండో చాంపియన్షిప్ నిర్వహించడం జరిగింది. ఈ పోటిలో ఉమ్మడి కడప జిల్లా తైక్వాండే విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ప్రత్యేకంగా కడప జిల్లా రైల్వేకోడూరు ఎస్.కె స్పోర్ట్ అకాడమీ వై లాస్య ,ఎస్ కె. మిస్బా, ఫాతిమ, జి.రోషన్ కుమార్ రెడ్డి, డి. సుప్రీమ బంగారు పథకాలు సాధించారు . టీ యోగేంద్ర , కె నిఖిల్, వై విజ్ఞాన్, సాముయోత తెజ్ విజయం సాధించారు. అలాగే ఎ వేలత , ఎస్ కె. మహద్ రమాబ్. ఆర్ గిరీష్, డి మధాహ ,సి రశాంక్, పి తకిశ్వర్ రెడ్డి, ఎం. మోనిష్. ఈ. కవర్ విహరి పవన్ కల్యాన్ కా0స్యా పథకాలు సాధించారు. ఎస్ కె స్పోర్ట్ అకాడమీ ఫౌండర్ కోచ్ ఎస్ కె. మౌల తెలిపారు. తమ అకాడమికి చాంపియన్‌షిప్‌వచ్చినందుకువిధ్యార్థులను కోచ్ మౌలా అభినంధించారు.

# అభివృద్ధి పరంగా పెద్దపల్లి గ్రామపంచాయతీ

### వీధిలైట్లు ప్రారంభం

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ లోని భాకరాపేట నుండి బెటాలియం వరకు నూతనంగా వీధిలైట్లు ఏర్పాటు చేయడం జరిగింది గురువారం సాయంత్రం స్థానిక నాయకులు విద్యుత్ దీపాలను ప్రారంభించడం జరిగింది వారు మాట్లాడుతూ అభివృద్ధి పరంగా పెద్దపల్లి గ్రామపంచాయతీలోని ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానంలో భాగంగా వీధిలైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహన కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు , సర్పంచ్ ప్రతినిధి, ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి, నాగం నరసింహారెడ్డి, స్థానిక ఆర్‌ఎంపీ డాక్టర్ నాగం మురళీమోహన్ రెడ్డి రాజంపేట అసెంబ్లీ, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి, కృష్ణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# అన్నదానం మహా గొప్పదానం : మల్లేష్



వీరబల్లి మేజర్‌న్యూస్ : అన్నదానం మహా గొప్ప దానమని ఆలయ నిర్వాహకులు జగన్ మోహన్ రాజు,మల్లేష్ పేర్కొన్నారు మాఘ మాసంలో దాతలు ఒక్క రోజు అయినా అన్నదానం చేస్తే మంచిదన్నారు.గురువారం స్థానిక షిర్డీ సాయి మందిరంలో మంగలపల్లికి చెందిన వెంకటరమణ , రెడ్డమ్మ ఆర్థిక సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు.అన్నదానం చేయడం మంచి శుభపరిణామని వారికి ఆలయ తరుపున ప్రత్యేక పూజలు చేసి అభినందనలు తెలిపారు.విఆర్డీయెస్ సురేంద్రారెడ్డి మాట్లాడుతు గుడి అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు.అన్నమయ్య జిల్లాలోనే గొప్ప గుడి అని తెలిపారు.కార్యక్రమంలోవిఆర్డీఎస్‌సురేంద్రారెడ్డి,మల్లికార్జున,శ్రీనివాసులు, మల్లేష్, నాగమల్ రెడ్డి,హరి,శంకరయ్య,దండూరి సుబ్బారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులుసుబ్బ లక్షుమమ్మ, అంజనమ్మ,లక్ష్మీదేవి, కళావతి, ప్రభావతిపాల్గొన్నారు.

# రాచవేటివారిపల్లె చేపల చెరువులకు వేలం పాట

– ప్రభుత్వానికి రూ.1,63,000 ఆదాయం

**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్ :** నిమ్మనపల్లి మండలం,రాచవేటివారి పల్లి పంచాయతీ పరిధిలోని చాపల చెరువులకు గురువారం ఎంపీడీవో పరమేశ్వర్ రెడ్డి, ఈఓపిఆర్డి చలపతిరావు,సర్పంచ్ సుబ్రహ్మణ్యం,పంచాయతీ సెక్రెటరీ మారెప్పల ఆధ్వర్యంలో వేలంపాటలు నిర్వహించారు.ఇందులో భాగంగా ఎర్ర చెరువు సుధానాయుడు,కొత్తచెరువుఎన్. చంద్రశేఖర్,చెన్నకోనిచెరువు ఎస్. షావలి, ఈతచెట్లకుంట ఎం.నరేష్,తేరకానిచెరువు ఆర్.జె.వెంకటేష్, పెద్ద చెరువు ఏ.మహేష్,నాగన్న ఒడ్డు ఎం.నరేష్,వీరభద్రునిచెరువు ఎం.నరేష్, సుబ్బనికుంట ఎస్.ప్రభాకర్,చవటకుంట షావలి,పెద్దఒడ్డు ఎం.చంద్ర శేఖర్, వీరపనాయుని చెరువు ఎం.నరేష్,చిన్నకుంట – పెద్దకుంట ఇతరములు ఎం.వెంకటరమణ వేలంలోహెచ్చుపాటపాడిదక్కించుకున్నట్లుఅధికారులు తెలిపారు.ఈ చెరువులపై చేపల సాఫల్యంలో వీరికి సర్వహక్కులు ఉంటాయని వారు స్పష్టం చేశారు.



# ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపే నా ముఖ్య ఉద్దేశం

కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి



**రైల్వేకోడూరు(రూరల్) మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల బాపట్ల నియోజకవర్గం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల లో అభ్యర్థి గెలుపే ముఖ్య ఉద్దేశ్యంగా పనిచేస్తానని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జి, కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి తెలిపారు. ముఖ్యంగా ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన ఆలపాటి రాజాను విజయవంతంగా గెలిపించుకుంటామని ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన కళ్యాణ్ ల ఆధ్వర్యంలో అభ్యర్థిని విజయవంతంగా గెలిపించుకొని తీరుతామని ఆయన ఫోన్ ద్వారా విలేకరులకు తెలిపారు. రాష్ట్రంలో రాక్షస పరిపాలన పోయిందని ప్రస్తుతం సుభిక్షపాలన ప్రారంభమైందని కూటమి అభివృద్ధి ద్వారా తప్పక అభ్యర్థిని గెలిపించుకుని తీరుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనపై ఉంచిన నమ్మకాన్ని వోమ్ము కాకుండా ఎమ్మెల్సీ అభ్యర్థిని తప్పక గెలిపించి తీరుతానని కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి పేర్కొన్నారు



# పెద్దతిప్పసముద్రం ఎస్.ఐగా హరిహరప్రసాద్ బాధ్యతలు

**పెద్దతిప్పసముద్రం,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం,పెద్దతిప్పసముద్రం ఎస్.ఐగా హరిహరప్రసాద్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఎస్.ఐ మాట్లాడుతూ మండలంలో నేరాల నియంత్రణ,శాంతి భద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యతని స్తామన్నారు. ప్రజలు అల్లర్లు, గొడవలు,అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రజలకు ఏ ఆపద వచ్చిన వెంటనే పోలీసు వారిని సంప్రదించాలని తెలిపారు.ఈ నేపథ్యంలో మండలంలోని ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు నూతన ఎస్.ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

# పశు వైద్యశాలలను తనిఖీ చేసిన పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు



**వీరబల్లి మేజర్ న్యూస్:** మండలంలోని పశు వైద్య శాలలను, రైతు సేవా కేంద్రాలను రాయచోటి పశు వైద్యశాల ఉపసంచాలకులు డాక్టర్ మాల కొండయ్య గురువారం పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా వీరబల్లి, సోమవారం, పింగమల్ల దివ్య రాసి పల్లె తాటికుంట పల్లె , మట్లితదితర గ్రామాలలో ఉన్న పశువైద్యశాలలను పరిశీలించడం జరిగింది.ఇందులోభాగంగాఆయనసంబంధించినరికార్డులను, పరిశీలించడంజరిగింది.పశువైద్యశాలసిబ్బందికిసూచనలను సలహాలను ఇచ్చారు. రైతులకుఅందుబాటులో ఉంటూ పశువులకు సకాలంలో టీకాలు ,వైద్యం అందించాలన్నారు. స్టాక్ రిజిస్టర్ ను కూడా పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉదయం నుండి సాయంకాల వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా యువజన విభాగం బలోపేతానికి కృషి చేయండి

– హర్షవర్ధన్ రెడ్డికి ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్ సూచన



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఇటీవల మదనపల్లి నియోజకవర్గం వైకాపా యూత్ కన్వీనరుగా నియమితులైన హర్షవర్ధన్ రెడ్డి (హర్ష) గురువారం మదన పల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ వైఎస్సార్సీపీకి యువతే ప్రధాన బలమని, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పార్టీలో యువతకు పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. నియోజక వర్గంలో యువజన విభాగాన్ని హర్షవర్ధన్ రెడ్డి సమర్ధవంతంగా ముందుకు నడిపిస్తారనిఆయనధీమావ్యక్తం చేశారు. అనంతరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడిగా ఎంపిక చేసిన ఇంచార్జ్ నిస్సార్ అహ్మద్,మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానన్నారు.ఈ కార్యక్రమంలో నిమ్మనపల్లి జడ్పిటిసి ఆర్.ఐ రమ ణారెడ్డి, మదన పల్లి మండల కన్వీనర్ దండు కరుణాకర్ రెడ్డి, మున్సి పల్ వైస్ చైర్మన్ జింక వెంకటాచలపతి, మున్సిపల్ కౌన్సిలర్ నరేంద్ర (నర్రి బాబాయ్) ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఈశ్వర్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రసాద్ బాబు,ముస్లిం మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ యూనిస్,మునిసిపల్ వింగ్ అధ్యక్షులు బి.ఏ.ఖాజా, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు అనంత మునిశేఖర్,నియోజకవర్గ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు నాగరాజు,నాయకులు నరేంద్ర,చరణ్ యాదవ్, కొత్తపల్లి మహేష్ బాబు, చిప్పిలి మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యల నిలయంగా అన్నమాచార్య విశ్వవిద్యాలయం

– ఇప్పటివరకు దాదాపు 20 మంది పైగా కళాశాలలో ఆత్మహత్య – పోతు గుంట రమేష్ నాయుడు

– యూనివర్సిటీని శాశ్వతంగా మూసివేసి పిల్లలకు వేరే యూనివర్సిటీలో అడ్మిషన్లు ఇవ్వాలి

**రాజంపేట, మేజర్ న్యూస్:** ఆత్మహత్యల నిలయంగా అన్నమాచార్య విశ్వవిద్యాలయం తయారైందని, ఇప్పటికే చాలామంది ఆత్మహత్యలు చేసుకున్నారని, వెంటనే అన్నమాచార్య యూనివర్సిటీపై చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు పోతుగుంట రమేష్ నాయుడు తెలియజేశారు. గురువారంరాజంపేటలోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ఆత్మహత్యల నిలయంగా అన్నమాచార్య విశ్వవిద్యాలయం తయారైందని వారి కళాశాలలో ఇప్పటివరకు దాదాపు 20 మందిపైగా వివిధ కారణాలతో చనిపోవడం చాలా బాధాకరం. ఇప్పటికే అక్కడ బోయినపల్లి విశ్వవిద్యాలయం పరిసర ప్రాంతాల్లో గంజాయి కేంద్రంగా విచ్చలవిడిగా వినియోగం జరుగుతున్నదని అధికారులు అందరూ కూడా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. మొన్న మొన్న చూసాము కేఎల్ యూనివర్సిటీ కు సంబంధించి నాక్ అక్రిడేషన్ కోసం వచ్చిన కమిటీకి వారు లంచాలు ఇచ్చి ఏ విధంగా దొరికిపోయి వారందరూ ఈరోజు కేఎల్ యూనివర్సిటీ డైరెక్టర్లు ప్రిన్సిపాల్ లు ప్రొఫెసర్లు అందరూ అరెస్టయి జైల్లో ఓచర్ లెక్కబెడుతున్నారని విద్యావ్యవస్థ మీద గౌరవం లేని వాళ్ళు డబ్బులతో ఏమైనా చేయొచ్చని అటువంటి యూనివర్సిటీని మూసివేయాలని అలాగే ఈ మధ్యకాలంలో యూనివర్సిటీ హోదా వచ్చిన అన్ని కొత్త విశ్వవిద్యాలయాల పైన సమగ్ర విచారణ జరిపించాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. చనిపోయిన కుటుంబానికి కళాశాల యాజమాన్యం ఆదుకోవాలని ఈ సందర్భంగా బిజెపి డిమాండ్ చేస్తుంది అలాగే కళాశాలలో మౌలిక సదుపాయాలు యూజీసీ నిబంధనలు కనుకూలంగా ఫ్యాకల్టీని కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీని అన్ని ఏర్పాటు చేసి భవిష్యత్తు పిల్లల కన్నా మంచి వాతావరణం లో మంచి విద్యాబుద్ధులు భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని వారి సందర్భంగా కోరారు ఈ విశ్వవిద్యాలయం విషయం పైన కూడా రాబోయే రోజుల్లో ఢిల్లీ కెళ్ళి హెచ్ఆర్డి మినిస్టర్ ని కలిసి ఫిర్యాదు చేయబోతున్నామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వివి రమణ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# సిమెంటు రోడ్డు నిర్మాణభూమి పూజ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ ,యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణం టోల్ గేట్ నందు సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన లిప్రభుత్వ విప్, రైల్వే కోడూరు నియోజకవర్గ ఎమ్మెల్యేఅరవశ్రీధర్ కడప అర్బన్డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి, ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక కూటమి పార్టీల నాయకులు, యువత, మొదలగువారు పాల్గొన్నారు.



# మైనార్టీల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

**- ఏపి ప్రభుత్వ సలహాదారు ఏంఎ షరీఫ్ - ఏపి మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల సందర్శన - అవసరమైన మౌలిక సదుపాయాలపై ఆరా**

వేంపల్లె, మేజర్‌న్యూస్ : మైనారిటీ పిల్లల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, అందుకు అనుగుణంగా ప్రతి మైనారిటీ విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఏపి ప్రభుత్వ సలహాదారు ఏంఎ షరీఫ్ అన్నారు. గురువారం స్థానిక ఏపి మైనారిటీ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. అనంతరం ప్రిన్సిపాల్ సుగుణమ్మతో పాఠశాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఆరాతీసారు. ఈ నేపథ్యంలో పాఠశాల అడ్మిషన్లపై ఆరాతీస్తూ.. విధ్యార్థినిల సాంధ్రత పెంచాలని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా క్లాసులు వారిగా వెల్లి విధ్యార్థినిలతో ఆయన ముచ్చటించారు. పాఠశాలలోని విద్యా, వసతి సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని తమ తల్లిదండ్రుల కళలను సాకారం చేయాలని, ప్రభుత్వం కూడా అన్ని వసతులు కల్పిస్తుందని వివరించారు. అంతేకాకుండా మైనారిటీల సంక్షేమాభివృద్ధికీ సిఎం చంద్రబాబు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ జిల్లా



అధికారి ఇమ్రాన్, సివిల్ సప్లయ్ సంస్థ డ్కెరెక్టర్ పర్వీన్ తాజ్, మైనార్టీ ఫైనాన్స్ సంస్థ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి, నాయకులు ఫయాజ్, మాబు షరీఫ్, కరిముల్లా, షరీఫ్, పీరా, ఉపాధ్యాయులు, ఎస్సై తిరుపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల అభివృద్ధికి కృషి చేయండి

**జల వనరుల శాఖ మంత్రి- హోం మంత్రులు కలిసిన టిడిపి నాయకులు**



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అభివృద్ధికి సహకరించాలని జల వనరుల శాఖ మంత్రి హోం శాఖ మంత్రులను పులివెందుల టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా అమరావతి వెలగపూడి సచివాలయంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని హోంమంత్రి వంగలపూడి అనిత ని కలిసిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి బిటెక్ రవి, తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, వెంపల్లె మండల టీడీపీ పరిశీలికుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, పులివెందుల మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకట్రామిరెడ్డి వెంపల్లె మండల టీడీపీ అధ్యక్షుడు ముని రెడ్డిలి మంత్రులను కలిసిన అనంతరం వారు మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలని పులివెందులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రులును కోరడమైనది. పులివెందుల నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతామని పులివెందుల ఎమ్మెల్యే పట్టించుకోకపోయిన కూడా మేము పులివెందులను అన్ని విధాలా అండగా ఉంటామని హామీ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమలో కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం ఏర్పాటు చేయాలి

చాపాడు మేజర్‌న్యూస్ : రాయలసీమ జిల్లాలలో ప్రవహించే కృష్ణానది బోర్డు ప్రధాన కార్యాలయాన్ని కర్నూల్ పట్టణంలో ఏర్పాటు చేయాలని చాపాడు మండల రైతు సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం చాపాడు ఎమ్మార్వో రమా కుమారికి వినతి పత్రం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏవి. రమణ అన్నారు. అలాగే రాష్ట్రంలో జిల్లాలో, మండలంలో రైతులు ఎదురుకొంటున్న సమస్యలను కూడా పరిష్కరించాలని వినతి పత్రంలో తెలియజేయడం జరిగింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచార సమయంలో మాప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రైతు భరోసాగా అందజేస్తామన్న 20 వేల రూపాయల భరోసా హామినీ వెంటనే రైతుల ఖాతాలో జమ చేసి రైతులను ఆదుకోవాలన్నారు. కడప జిల్లాలో సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులైన తెలుగు గంగ, రాజోలి, హంద్రీ నీవా ప్రాజెక్టులకు అధిక నిధులు కేటాయించి ప్రాజెక్టులను పూర్తి చేసి ఆయకట్టు రైతులకు నీరు అందజేయాలన్నారు. చాపాడు మండలంలో రైతులు ఎదుర్కొనుచున్న ఈ వివిధ రకాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు కడప జిల్లా



కలెక్టర్ కార్యాలయం ఎదుట ఈ నెల 12వ తేదీ జరిగే నిరసన కార్యక్రమంలో చాపాడు మండల రైతులు రైతు శ్రేయోభిలాషులు కూడా పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గ అధ్యక్షులు అన్నవరం వెంకటేశ్వర్లు, చాపాడు మండల రైతు నాయకులు కేతవరం వెంకటసుబ్బారెడ్డి, కొని రెడ్డి రామాంజనేయరెడ్డి, ఎం.ప్రసాద్, ఎన్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 11 నుంచి పులివెందుల శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు

**శ్రీ రంగనాథ స్వామి గ్రూప్ అఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి**





పులివెందుల, మేజర్‌న్యూస్: భారతదేశంలో మధ్యరంగ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీ పులివెందుల శ్రీరంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 11వ తేదీ నుంచి 19వ తేదీ వరకు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు శ్రీ రంగనాథ స్వామి గ్రూప్ అఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి ఆలయ ఈవో కె.వి.రమణలు పేర్కొన్నారు. ఈ బ్రహ్మోత్సవాలలో ప్రధానంగా ఫిబ్రవరి 14వ తేదీన హనుమద్ వాహన సేవ, 15వ తేదీన గరుడ వాహన సేవ, 16వ తేదీన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి కళ్యాణం 17వ తేదీన బ్రహ్మరథోత్సవ కార్యక్రమాలు ఉంటాయని వారు వెల్లడించారు. ఫిబ్రవరి 11వ తేదీన బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహిస్తారని అనంతరం అదే రోజు ఉదయం 9 గంటల నుంచి సూర్యప్రభ వాహనంపై, సాయంత్రం 6 గంటలకు చంద్రప్రభ వాహనంపై శ్రీరంగనాథ స్వామి వారి గ్రామోత్సవం నిర్వహిస్తారన్నారు. 12వ తేదీన సింహ వాహన సేవ ,13వ తేదీన చేసే వాహన సేవ ,18వ తేదీన అశ్వవాహన సేవ, 19వ తేదీన హంస వాహన సేవా కార్యక్రమాలు ఉంటాయన్నారు. 17వ తేదీన రాత్రి ముత్యాల పందిరి వాహనంపై స్వామివారు ఊరేగింపు ఉంటుందన్నారు.

### బ్రహ్మోత్సవాలలో సాంస్కృతిక కార్యక్రమాలు.

శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవస్థానం ఆధ్వర్యంలో 11వ తేదీ నుంచి 19వ తేదీ వరకు రాత్రి 8 గంటల నుంచి పూలంగళ్ల సర్కిల్ వద్ద ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు. 11వ తేదీన శ్రీ పడమటి వీరాంజనేయ స్వామి దేవస్థానం బృందం వారిచే తాళం భజన కార్యక్రమం ఉంటుంది. 12వ తేదీన నులిగొమ్మ శ్రీధర్ శర్మ గారిచే భక్తి గీతాల ఆలాపన కార్యక్రమం అనంతరం ప్రమీల భాగవతారిణి వారిచే హరి కథ కాలక్షేపం ఉంటుంది. 13వ తేదీన శ్రీ యువ రాజా కళానిలయం చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు, 14వ తేదీన గాలివీడు డాక్టర్ నాగేశ్వరరావు బృందం వారిచే సాసవల చిన్నమ్మ కథ ఉంటాయి. 15వ తేదీన ఎక్సలెంట్ నాగార్జున స్కూల్ పులివెందుల విద్యార్థులచే డాన్స్ మాస్టర్ సురేష్ ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన కార్యక్రమాలు ఉంటాయి. 16వ తేదీన పులివెందుల రాజా కళానిలయం చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. బ్రహ్మ రథోత్సవం 17వ తేదీన నాగయ్య బృందం వారిచే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి వేషధారణ నృత్యాలు, గురువులు అంకన్న అమర్నాథ్ బృందంచే చెక్కభజన కార్యక్రమం ఉంటుంది. 18వ తేదీన శివ జ్యోతి నాటక కళానికేతన్ వారికి నవరత్నాలు డ్రామా ప్రదర్శిస్తారు. 19వ తేదీన శ్రీ వాల్మీకి నాట్యమండలి పులివెందుల వారిచే సత్య హరిచంద్ర పూర్తి నాటకం ప్రదర్శిస్తారు. బ్రహ్మోత్సవ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు పిలుపునిచ్చారు.

# జెస్సికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ 50 వేలు ఆర్థిక సహాయం

**యస్ఆర్ యువసేన ఆధ్వర్యంలో 50 వేలు ఆర్థిక సహాయం**



బ్రహ్మంగారిమఠం, మేజర్ న్యూస్ : జంప్ రోప్ అండర్ 14 విభాగంలో జాతీయస్థాయిలో బంగారు పథకాన్ని సాధించిన బ్రహ్మంగారిమఠం గోవిందమాంబ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని చిత్రాల జెస్సి కి మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆమె ప్రతిభను ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ స్థాయిలో జపాన్‌లో జరిగే క్రీడల్లో పాల్గొనేందుకు తమ వంతు ఆర్థిక సహాయంగా 50 వేల రూపాయల వితరణను స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మూడమాల పోలిరెడ్డి మండల తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు ఎస్ఆర్ శ్రీనివాసులురెడ్డి ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ చిత్రాల జెస్సి జాతీయస్థాయిలో బంగారు పథకాన్ని సాధించడం మన మండలానికి కాకుండా మన జిల్లాకు గర్వకారణమని ఇటువంటి క్రీడాకారులకు తాము ఎప్పుడు అండగా ఉంటామని రానున్న కాలంలో ప్రభుత్వం క్రీడా మంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లి ప్రభుత్వం ద్వారా అంది సహాయాన్ని అందిస్తామని ఆయన తెలిపారు. అటు స్థానిక యస్.ఆర్. శ్రీనివాసుల రెడ్డి యువసేన ఆధ్వర్యంలో రూ. 50 వేల విరాళాన్ని సేకరించి చిత్రాల జెస్సికి అందించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుండి వచ్చి జాతీయస్థాయిలో బంగారు పథకాన్ని సాధించినందుకు చిత్రాల జెస్సిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఆమె చదువుతోపాటు క్రీడల్లో కూడా మంచి ప్రతిభ కనబరచడం అభినందించదగ్గ విషయమని రానున్న కాలంలో మరిన్ని పథకాలు సాధించి అటు పాఠశాలకు మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని తాము ఆశిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ పుల్లయ్య, ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి, ఉపాధ్యాయులు ప్రభాకర్ స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ విలేఖరి రామయ్య, బోలా శ్రీనివాసులు, మాధవ నాయుడు , కల్లూరి దస్తగిరి (వార్త విలేఖరి) శ్రీరాములు, ఖాదర్ గురవయ్య ,ఇటుకల రవి గౌడ్, నారాయణ, రఘు,చలపతి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# గుండెజబ్బులపై అవగాహన కార్యక్రమం





మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు సామాజిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని క్లస్టర్ పిహెచ్‌సిలో ఎఎన్ఎం, ఆశాలు, ఎంఎల్‌హెచ్‌లకు, డిప్యూటి హెచ్ఎం డాక్టర్ మల్లేష్ అధ్యక్షతన మైదుకూరు ఆరోగ్య కేంద్రంలలో గుండె జబ్బులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లేష్ మాట్లాడుతూ ఎవరైకన గెండెనొప్పి అనిపించినప్పుడు కొన్ని లక్షణాలు అనగా ఛాతినొప్పి, ఎడమవైపు భుజం లాగడం, ఆకస్మిక ఆయాసం, గుండెదడ, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా గంటలోపు సమీప ఆరోగ్య కేంద్రానికి వెళ్ళి ప్రాథమిక చికిత్స చేయించుకోవాలన్నారు. ఇందుకు అత్యవసరంగా రూ. 45,000 విలువ గల టెనెక్టెప్లెస్ ఇంజక్షన్ ఉచింతంగా అందించి రోగి ప్రాణాలలను కాపాడతారని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ జ్యోష్ణ మాట్లాడుతూ అన్ని సర్వజన ఆసుపత్రులలో ఎన్టీఆర్ వైద్యసేవల ద్వారా గుర్తింపు పొందిన ఆసుపత్రులలో ఆంజియా ప్లాస్టి మరియు బైపాస్ సర్జరీ చికిత్సలు ఉచితంగా అందుబాబులో ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. డాక్టర్ కరిముల్లా మాట్లాడుతూ గుండె సమస్యలు తీవ్రతరం అయినప్పుడు ఆలస్యం చేయకుండా 108కి ఫోన్ చేయడం ద్వారా సత్వర చికిత్స చేయడానికి వీలుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ మల్లేష్, సిహెచ్ఓ వైద్యులు డాక్టర్ ఎస్. కరిముల్లా, జోత్స్న, గాయత్రి బృంద, ప్రోపెసర్ లలిత తదితరులు పాల్గోన్నారు.

## రెడ్డి కమ్యూనిటీ వేముల మండల అధ్యక్షులుగా మురళీమోహన్ రెడ్డి నియామకం



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ వేముల మండల అధ్యక్షులుగా మురళీమోహన్ రెడ్డి, మండల యూత్ వింగ్ అధ్యక్షులుగా చక్రధర్ రెడ్డి నియామకం అయినట్లు రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ వారు పేర్కొన్నారు. రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యార్రపురెడ్డి సురేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు వేముల మండల అధ్యక్షులుగా అన్నారెడ్డి మురళీమోహన్ రెడ్డి, మండల యూత్ వింగ్ అధ్యక్షులుగా ఎద్దుల చక్రధర్ రెడ్డిని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ వేముల మండలం అధ్యక్షునిగా, మండల యూత్ వింగ్ అధ్యక్షునిగా మమ్మలని నియమిం చినందుకు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు. మేము ఈ మా బాధ్యతలను స్వీకరిస్తూ రెడ్డి కుటుంబసభ్యులకు మా వంతు సహాయ సహకారాలు అందిస్తూ, సొసైటీ నియమ నిబంధనలకు కట్టుబడి. రెడ్డి జాతికి సేవ చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎద్దుల అర్జున్ రెడ్డి, పులివెందుల మండల వైస్ ఎంపీపీ కోర విశ్వనాథ్ రెడ్డి, ఎద్దుల మారుతి మోహన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, రెడ్డి నాయకులు పాల్గొన్నారు. వేముల మండల అధ్యక్షులుగా అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీలత రెడ్డి, కాలవ జాతీయ కన్వీనర్ వెంగల్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి శివ నాగిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎద్దుల అర్జున్ రెడ్డి రాయలసీమ కన్వీనర్ చప్పిడి జగదీశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వాటిలో భాగంగా సభ్యత్వం కొరకు 9704093708 నెంబరును సంప్రదించాలన్నారు.

## విద్యాసంస్థల వాహనానికి ప్రభుత్వ అనుమతులు ఉండాలి

**స్కూల్ బస్ డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపరాదు.**
**బద్వేలు అర్బన్ సి.ఐ ఎం.రాజగోపాల్**



బద్వేలు టౌన్, మేజర్‌న్యూస్: రోడ్డు భద్రతా మాసోత్సవాల నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు స్కూల్ బస్సులకు ఎలాంటి ప్రమాదాలకు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్నిప్రమాదాల నిరోధానికి తీసుకోవాల్సిన చర్యలపై డ్రైవర్లకు, క్లీనర్లకు పోలీస్, రవాణా, అగ్నిమాపక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో బద్వేలు పట్టణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బద్వేలు అర్బన్ సి.ఐ ఎం.రాజగోపాల్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా మాసోత్సవాల నేపథ్యంలో స్కూల్స్ బస్ డ్రైవర్స్ కి ట్రాఫిక్, రోడ్ సేఫ్టీ పై అవగాహన ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాలలో డ్రైవర్ల నిర్లక్ష్యంగా. అతివేగంగా నడపడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. స్కూల్స్ బస్‌లకి సంబంధించి అన్ని వాహన పత్రాలు కలిగి వుండాలని, బస్సు సరైన కండిషన్‌లో ఉందో లేదో ముందే జాగ్రత్తపడాలన్నారు. వర్షాకాలంలో డ్రైవర్ అప్రమత్తంగా లేకపోతే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. స్కూల్ బస్సుల్లో ప్రయాణించే వారిలో చిన్న పిల్లలే ఉంటారు కాబట్టి వారి పట్ల చాలా జాగ్రత్త వహించాలని సూచించారు. స్కూల్ వాహనాలకు ఎలాంటి చిన్న ప్రమాదం జరిగిన సంబంధిత డ్రైవరు, యాజమాన్యం పై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఎవరైనా ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించకపోతే వారిపై చట్టపరమైన చర్యలు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై స్కూల్ బస్సు డ్రైవర్లు, క్లీనర్లకు అవగాహన కల్పించారు. మాక్ డ్రిల్ నిర్వహించి చేపట్టాల్సిన జాగ్రత్తలను అగ్నిమాపక అధికారి చంద్రుడు వివరించారు. ఈ కార్యక్రమంలో బద్వేలు ఎస్.ఐ సత్యనారాయణ, పోలీస్, అగ్నిమాపక సిబ్బంది, స్కూల్ బస్సు డ్రైవర్లు, క్లీనర్లు పాల్గొన్నారు.

## కూటం ప్రభుత్వం రైతులపై ఎందుకు ఇంత నిర్లక్ష్యం

**తొమ్మిది గంటలు నిరంతర విద్యుత్ ఇవ్వాలి**
**కూటమి ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటి**
**పులివెందుల కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి**




పులివెందుల, మేజర్‌న్యూస్: రైతు వ్యవసాయానికి తొమ్మిది గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా ఇస్తామని బూటక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి కూటమి ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటి అని పులివెందుల కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా వారు పత్రికాముఖంగా సమాచారాన్ని తెలియజేస్తూ గత ఎన్నికల ప్రచారంలో కూటమి ప్రభుత్వం 9 గంటల ఉచిత విద్యుత్ సరఫరాను కొనసాగిస్తామని రైతులకు హామీనిచ్చారని, ఆ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అయితే ఉచిత విద్యుత్‌ని 7 గంటలు మాత్రమే సరఫరా చేస్తామని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేయడం శోచనీయమన్నారు. ప్రస్తుతం అరటి టన్ను రూ. 25 వేల రూపాయలు పలుకుతోందని, ఇలాంటి సమయంలో విద్యుత్ సరఫరా ఏడు గంటలకు ప్రభుత్వం కుదిస్తే రైతుల పరిస్థితి ఎట్లా అన్నారు. అప్పుడే ఎండలు ముదిరాయని పోను పోను ఎండలు ఎక్కువ అవుతావని ఆయన అన్నారు. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారని, రైతు నడ్డి విరిచేలా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. జిల్లాలోని సాగులో ఉన్న అరటి, చిని పంటలను దృష్టిలో ఉంచుకుని మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ముఖ్యమంత్రిచంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి తొమ్మిది గంటల ఉచిత విద్యుత్ సరఫరాను కొనసాగించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.

## బస్టాండుకు చేరిన ఫర్నిచర్




వేంపల్లె, మేజర్ న్యూస్:వేంపల్లిలో నిర్మించిన నూతన బస్టాండుకు సంబంధించి ఫర్నిచర్ వచ్చిందని పులివెందుల డిపో మేనేజర్ రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ త్వరలోనే నూతన బస్టాండ్ ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. హైదరాబాదుకు సంబంధించిన బస్సు సర్వీస్‌పై విలేకరులు అడుగగా హైదరాబాదుకు సంబంధించిన లగ్జరీ బస్సు ఏర్పాటు చేశామని కానీ ప్రయాణికులు లేనందున బస్సు సర్వీసు రద్దు చేసినట్లు తెలిపారు. అలాగే ఇడుపులపాయకు ఉదయము సాయంత్రము రెండు పూటలా సర్వీసును కొనసాగించాలని స్థానిక ప్రజలు, విద్యార్థులు కోరారు. ఈ విషయంపై పునరా ఆలోచన చేస్తామని చెప్పారు. నూతన బస్టాండు నిర్మాణం పూర్తయిందని ప్రారంభించేందుకు ఉన్నతాధికారుల చేతుల్లో ఉందని తెలిపారు. ఇంతవరకు సంబంధిత కాంట్రాక్టర్ మాకు అప్పజెప్పలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్టీసీ డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## వైవీ యూనివర్సిటీ అకడమిక్ అఫైర్స్ డీన్‌గా ప్రొఫెసర్ చంద్ర ఓబుల్‌రెడ్డి



ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :వైవీ యూనివర్సిటీ డీన్‌గా విశ్వవిద్యాలయ వృక్షశాస్త్ర ఆచార్యులు పి.చంద్ర ఓబుల్‌రెడ్డిని నియమించారు. గురువారం విశ్వవిద్యాలయంలోని వీసీ చాంబర్లో ఆచార్య చంద్ర ఓబుల్‌రెడ్డికి ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి, ఇన్‌చార్జ్ కులసచివులు, ప్రధానాచార్యులు ఎస్. రఘునాథరెడ్డితో కలసి నియామకపు పత్రాన్ని అందజేశారు. ఇదివరకు ఈ స్థానంలో పనిచేసిన కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ ఏజీ దాము పదవీకాలం పూర్తికావడంతో ఈ నూతన నియామకం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆచార్య టి.చంద్ర శేఖర్ పాల్గొన్నారని ప్రజాసంబంధాల విభాగ సంచాలకులు డా.పి. సరిత పేర్కొన్నారు.

## ప్రధమ చికిత్స పై సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభ కార్యక్రమం



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : మహిళా డిగ్రీ కళాశాలలో ప్రధమ చికిత్స పై సర్టిఫికెట్ కోర్సు జువాలజీ డిపార్ట్మెంట్ హెచ్.ఓ. డి డాక్టర్. యు.శ్రీనిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడడానికి, అనారోగ్యాన్ని, చిన్న గాయాలను, సాధారణ శరీర రుగ్మతలను నిపుణుల వైద్యము అందే వరకు తాత్కాలికంగా చేసే వైద్య విధానమని తెలియజేశారు. డాక్టర్.సి.బాలనారాయణ మాట్లాడుతూ ప్రధమ చికిత్స వలన ప్రాణాలు కాపాడి రోగికి ధైర్యం అందించాలని, ప్రధమ చికిత్స విధానం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని తెలియచేశారు. కోర్స్ కన్వీనర్ డాక్టర్.యు.శ్రీనిత మాట్లాడుతూ ప్రాణాన్ని నిలపడం, కట్టుకట్టడం, రక్తం పోకుండా ఆపడం, ఊపిరి ఆడడం కష్టముగా ఉన్నప్పుడు కృత్రిమ శ్వాస ఇవ్వడం, ఉన్న గాయాన్ని ఎక్కువ కాకుండా చూడడం, బాధ నుండి బయటపడడానికి సహాయము చేయడం, ప్రధమ చికిత్స అవసరం ఉన్న పరిస్థితులు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సమయంలో,వ్యక్తి మంటలలో చిక్కుకున్నప్పుడు, పాము కాటుకు గురైనప్పుడు, రక్తం ఎక్కువ పోతున్న సమయంలో, వ్యక్తి ఉరి వేసుకొనే ప్రయత్నంలో ఆయాస పడుతున్నప్పుడు ప్రధమ చికిత్స చాలా అవసరం కనుక ఈ కోర్సు ప్రారంభించడం జరిగింది. జంతు శాస్త్ర అధ్యాపకుడు జనార్ధన మాట్లాడుతూ కృత్రిమ శ్వాస పద్ధతి ద్వారా శ్వాస అందేటట్లు చేయాలి వెంటనే వైద్యుని దగ్గరకు మానవుని తీసుకెళ్లి తగిన చికిత్స అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు పాల్గొన్నారు.

# రైతులకు 9 గంటలకు విద్యుత్ సరఫరా ఇవ్వాలి

### జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి ఎం.మస్తాన్ రెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: రైతులకు 9 గంటల కరెంటు ఇవ్వాలిని వైసిపి జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి యం. మస్తాన్ రెడ్డి. డిమాండ్ చేశారు గురువారం నుంచి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్తు 7:00 గంటలు మాత్రమే చేస్తామన్ని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో కూటమి ప్రభుత్వ ఎన్నికల ప్రచారంలో రైతులకు 9 గంటలు ఉచిత విద్యుత్తు కంటిన్యూ చేస్తామని. ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చా రని ఇప్పుడు ఆ హామీ గంగలో కలిపేశారు. ఇప్పుడు ఏడు గంటలు మాత్రమే రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని అధికారులు తెలుపగా పంటలకు చేతుకు వచ్చే సమయంలో ఎప్పుడు లేని విధంగా అరటికాయలు టన్ను 30000లు పలుకుతున్న సమయంలో ఇలా ప్రభుత్వం రైతు నడ్డి విరిచేస్తుంద న్నారు. ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో రైతాంగం ఉందని ఎండలు మొ దలయ్యే సమయంలో ఇలా 7:00గంట ఇచ్చి రైతులకు అన్యాయం చేస్తుంది. కూటమి ప్రభుత్వాన్ని నమ్మి రైతులంతా ఓట్లు వేసి గెలిపించినందుకు మా చెప్పుతో మేమే కొట్టుకోవాలని రైతులు వాపోతున్నారు. అరటి రైతులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఉన్న మంత్రి, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు. అందరూ కలిసి ముఖ్యమంత్రితో మాట్లాడి రైతులకు 9 గంటలు విద్యుత్ సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని రైతాంగం తరపున వైఎస్ఆర్సిపి రైతు విభాగం డిమాండ్ చేస్తుందన్నారు.

# నేడు బ్రహ్మాం సాగర్ లో చేప పిల్లలను విడుదల చేయనున్న ఎమ్మెల్యే



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : మైదుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ నేడు సాయంత్రం 4 గంటలకు మండల కేంద్రంలోని బ్రహ్మాం సాగర్ ప్రాజెక్ట్‌లో చేప పిల్లలను వదులుటకు వస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# విద్యుత్ షాక్ తో మరణిస్తే కానీ అధికారులు స్పందించరా..




కలసపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నారెడ్డి పల్లె గ్రామంలో టిడిపి నాయకుడు ఓబులాపురం రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కలసపాడు మండలంలోని చెన్నారెడ్డిపల్లి ఎస్సీ కాలనీలోని త్రాగునీటి బోరు స్టార్టర్ పట్టుకోకపోవడంతో గ్రామస్తులు గత ఆరు నెలల నుంచి స్టార్టింగ్ బటన్ కు కర్ర సహాయంతో మోటార్ రన్ చేయడం జరుగుతోంది. ఈ విషయం గురించి స్థానిక సర్పంచిని ఇంజనీర్ అసిస్టెంట్ ను సంప్రదించగా ఎలాంటి స్పందన లేకపోగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం జరిగింది. అదేవిధంగా బోరు నుంచి నీరు దూకే దగ్గరే మోటారుకు ఉండే విద్యుత్ వైరు తెగిపోయి ఉండగా ఆ వైరు మార్చకుండా ప్లాస్టర్ చుట్టి నిర్లక్ష్యంగా అలాగే వదిలేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఏదైనా పొరపాటు జరుగుతే గ్రామస్తుల ప్రాణాలు గాలిలో కలిసిపోవడం ఖాయం. 30 సంవత్సరాల క్రితం అమర్చిన కేసింగ్ పైపు తుప్పు పట్టి విరిగిపోగా దాన్ని అలాగే వదిలేయడం జరిగింది. ఆవేదన వ్యక్తం చేశారు అధికారులు తక్షణమే స్పందించి కొత్త స్టాటర్, విద్యుత్ వైర్, కేసింగ్ పైపు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని టిడిపి నాయకుడు ఓబులాపురం రాజు అన్నారు.

# అంగన్వాడి సెంటర్లో అక్షయ ఫౌండేషన్ అందించిన బాలామృతం పంపిణీ చేసిన సిడిపిఓ రాజేశ్వరి



జమ్మలమడుగు రూరల్, మెజర్‌న్యూస్: జమ్మలమడుగు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మైలవరం మండలం దొమ్మర నంద్యాల గ్రామంలోని దొమ్మర నంద్యాల -3 అంగన్వాడి సెంటర్లో అక్షయ ఫౌండేషన్ వారు అందించినటువంటి సీనియర్ బాలామృతం, జూనియర్ బాలామృతం పిల్లలలకు పంపిణీ చేయడం జరిగిందని జమ్మలమడుగు సిడిపిఓ రాజేశ్వరి పత్రికాముకంగా తెలియజేశారు. కార్యక్రమంలో సిడీపీఓ రాజేశ్వరి మాట్లాడుతూ కడప జిల్లాలోని జమ్మలమడుగు ప్రాజెక్టులో దొమ్మర నంద్యాల -3 సెంటర్లో పైలైట్ ప్రాజెక్ట్‌లో భాగంగా దొమ్మర నంద్యాల సెంటర్ ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా అక్షయ ఫౌండేషన్ వారు అందించినటువంటి బాలామృతం ఆరు నెల ల నుండి ఒక సంవత్సరం పిల్లలకు జూనియర్ బాలమృతం. రోజుకు 60 గ్రాములు చొప్పున నెలకు 1.5 కేజీలు ప్యాకెట్ అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఒక సంవత్సరం నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు సీనియర్ బాలమృతమ్ రోజుకు 100 గ్రాములు చొప్పున నెలకు 2.5 కేజీలు అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సాధా రణ ప్రారంభం కంటే అక్షయ ఫౌండేషన్ వారు అందించినటువంటి బాలమృ తంలో పోషక విలువలు అధికంగా ఉంటాయని తెలియజేశారు. అనంతరం సూపర్వైజర్ గౌసియ బి మాట్లాడుతూ పిల్లలకు కాచి చల్లార్చిన నీటితో బలామృతం కలిపి తినిపించాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, హెల్ఎంఎల్పిహెచ్‌లు పాల్గొన్నారు.

# సీనియర్స్ హాకీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : జనవరి 23 వ తేదీన జరిగిన కడప స్పోర్ట్స్ స్కూల్ నందు సబ్ జూనియర్, జూనియర్స్, సీనియర్స్ జిల్లా స్థాయి ఎంపికలు జరగగా అందులో భాగంగా జి. లలిత కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ పెండ్లిమర్రి విద్యార్థి మంచి ప్రతిభ కనబరిచి సీనియర్స్ విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయింది. ఈనెల 8,9,10 నెల్లూరులో జరిగే టోర్నమెంట్‌లో పాల్గొంటుంద ని పాఠశాలల ప్రిన్సిపల్స్ సరస్వతి, పీఈటీ సంతోషి ఆనందాన్ని వ్యక్తంచేసారు.

# ఘనంగా శ్రీకృష్ణ ఆలయ ప్రథమ వార్షికోత్సవం



వేంపల్లి మేజర్ న్యూస్: మండలంలోని కుమ్మరాంపల్లె గ్రామం వద్ద వెలసిన శ్రీ కృష్ణ మందిరం ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించామని శ్రీ కృష్ణ మందిరం ఆలయ సేవకులు తెలిపారు. ఇందులో భాగంగా ఉదయాన్నే ఆలయ అర్చకులు కౌస్తుభ నేతృత్వంలో స్వామివారికి కుంభాభిషేకం,పంచామృతాభిషేకం, గణపతి పూజ,అర్చన తదితర పూజలు చేశారు.అనంతరం శ్రీ కృష్ణుని కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం శాంతి హెూమం,మహా నైవేద్యం,మహా మంగళ హారతి తదితర విశేష పూజలు నిర్వహించారు.ఆలయాన్ని విద్యుత్ దీపాలతో కాంతివంతంగా, చలువ పందిర్లతో సుందరీకరంగా అలంకరించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమాలన్ని భక్తుల సహకారంతో నిర్వహించబడ్డాయని ఆలయ నిర్వాహకులు కొప్పల తిరుమలేసు తెలిపారు.

# కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థినులకు దుస్తుల పంపిణీ




పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: పోరుమామిళ్లలోని చిత్తా శౌరి రెడ్డి మెమో రియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సహ కారంతో పెండ్లిమర్రి, చక్రాయపేట మండలాలలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలల్లో చదువుతున్న 486 మంది బాలికలకు సంస్థ వ్యవస్థాపకులు చిత్తా తోమాస్ రెడ్డి, డాక్టర్. గీతా దంపతులు ఉచితంగా చలి కోట్లను మరియు దుస్తులను పంపిణీ చేశారు. వీటిని సంస్థ ప్రతినిధి ప్రసాద్ రెడ్డి విద్యార్థినులకు అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ విద్యార్థినులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపల్స్ ఉపాధ్యాయినిలు, విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మలేరియా అధికారి ఆకస్మిక తనిఖీ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలంలోని టేకురుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జోనల్ మలేరియా అధికారి డాక్టర్ లక్ష్మి నాయక్ గురువారం ఆకస్మిక తనికే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగీ, మలేరియా, కీటక జనిత వ్యాధులు రాకుండా జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు. ఫ్రైడే, డ్రై డే తప్పక చేయాలనీ తెలియచేసారు. జోనల్ ఆరోగ్య విస్తరణ అధికారి నిత్య పూజయ్య ల్యాబ్ సంబందించిన రికార్డ్స్ పరిశీలించారు. ఆరోగ్య విద్యా అధికారి సాదు వెంకటేశ్వర్లు రఘురామ్, బాలాజీ, ల్యాబ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పొలాలను సందర్శించిన సంబోధిని వెరిఫికేషన్ టీం



లింగాల, మేజర్ న్యూస్: లింగాల మండలం అక్కులాగారిపల్లిలో సంబోధిని టీం వెరిఫికేషన్‌లో భాగంగా సంబోధిని ఢిల్లీ టీం రావడం జరిగింది. ఆ గ్రామం లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను వెరిఫై చేయడం జరిగింది. అరటి ఏ గ్రేడ్ మోడల్ ఏటీఎం మోడల్ ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం విజిట్ చేయడం జరిగింది. దశపర్ని ద్రావణం, ఉమ్మెత్తద్రావణం, నీమాస్త్రం, చాప బెల్లము ద్రావణం , టమోటో బయో ఎంజైమ్, బనానా బయో ఎంజామ్ , లెమన్ బయో ఎంజాఎం ప్రతి ఒక్కటి కూడా 3 లీటర్ల చొప్పున ఢిల్లీ టీం వారికి ఇవ్వడం జరిగింది.ప్రకృతి వ్యవసాయం రైతులు ఫీల్డ్ చూసి డీపీం, స్పీంకు ఈ సక్సెస్ స్టోరీస్ మేము పంపుతామని చాలా బాగా సంతోషంగా వ్యక్తం చేయయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఢిల్లీసంభోదిని టీం హెడ్ సాయికుమార్, ప్రణీత్, మోహన్ రామ్ వర్మ ,పీల్డ్ వెరిఫికేషన్ టీం బి. పద్మని,రాము, రాణి,యాష్ సంతోజిని..ప్రకృతి వ్యవసాయం సిబ్బంది ఎంటీ భాస్కర్ రెడ్డి, పిర్ప్ జయ నాయక్, ఇసీప్స్, యశోద, రమణ, రవి, బదుల్లబి, గంగభవాని, శోభ రాణి, సాహితీ, ఉదయ్ కృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

# రైతుల నుంచి ఫిర్యాదుల్లేని సేవలే లక్ష్యంగా పనిచేయాలి

## విద్యుత్‌శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్. రమణ



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : విద్యుత్ సరఫరా చేయడంలో ఫిర్యాదులు లేని సేవలే లక్ష్యంగా పనిచేయాలని కడప జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్. రమణ పేర్కొన్నారు. గురువారం మండలంలోని మల్లెపల్లె పంచాయతీ పరిధి ఎద్దులాయపల్లె 33/11కె.వి. సబ్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం లైన్లను, ట్రాన్స్ ఫార్మర్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి సూచనలు సలహాలను తెలియజేశారు. తదుపరి ఎస్.ఈ.ఎస్ రమణ సబ్‌స్టేషన్ నందు మం డల విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ గృహ విద్యుత్ బిల్లులు తగ్గించుటకు ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకంద్వారా గృహాలకు రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేసు కొనుటకు ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఫిర్యాదుల్లని సేవలే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కాలిపోయిన ట్రాన్స్ ఫార్మర్లను మార్చేలా వెంటనే స్పందించాలన్నారు. వినియోగదారుడు విద్యుత్ సమస్యలపై వస్తే క్షేత్ర స్థాయిలో సిబ్బందితో పాటు అధికారులు కూడా కలసి వారి విద్యుత్ సమస్యలను సావధా నంగావిని పరిష్కరించి సంస్థ పై సంతృప్తి కరంగా ఉండేలాగా పనిచేయాలని ఆదేశించారు. పగటిపూట వీధి దీపాలు వెలగకుండా తగు చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఒక్క యూనిట్ విద్యుత్ కూడా వృధా కాకూడదన్నారు. నిర్లక్ష్య ధోరణి వీడి లైన్లవెంబడి తిరిగి అడ్డువచ్చిన చెట్లు కొమ్మ లను అంతరాయం లేకుండా తొలగించాలన్నారు. వాలిపోయిన స్తంభాలను, లూజు లైన్లను ఎప్పటికప్పుడు సరిచేయాలని ఆదేశించారు. తక్కువ ఎత్తులో ఉన్న లైన్లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు.సిబ్బంది పనితీరు మెరుగు పడకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో మైదుకూరు ఏ.ఈ.భరణికృష్ణ, డిఈఈ. కుళాయప్పతోపాటు బి. మఠం ఎ.ఇ. రవిశంకర్, జే.ఈ. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల విగ్రహ మహోత్సవం

## 8న బండలాగుడు పోటీలు



వల్లూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని బాలుగారిపల్లి గ్రామంలో ఈనెల 8వ తేదీ శనివారం బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గుర్రంపాటి విశ్వనాథరెడ్డి, ఇందిరెడ్డి రమణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు, గ్రామంలోని శ్రీ సీతారాముల విగ్రహ మహోత్సవ సందర్భంగా బాలుగారిపల్లి గ్రామంలో న్యూ కేటగిరి ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. మొదటి బహుమతి రూ. 50116, రెండవ బహుమతి రూ.40116, మూడవ బహుమతి రూ. 30116, నాలుగవ బహుమతి రూ. 20116, ఐదవ బహుమతి రూ. 15116,0 ఆరవ బహుమతి రూ. 10116, ఏడవ బహుమతి రూ. 5116 నగదు అందజేస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 84466085273, 7639778726, 6302584234 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

# ఎక్కడీ చెత్త అక్కడే దుర్గంధంతో ప్రజలు అవస్థలు



కలసపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన, కలసపాడు నందు పారిశుధ్య పడకేయడంతో పాటు పలువురు ప్రజలు భయ బ్రాంతులతో ఆందోళన చెందుతున్నారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పారిశుధ్య కార్మికుల పనులు 2014 నుండి గ్రామీణ ప్రాంతాల్లో చెత్తా చెదారాన్ని వీదులలోఉన్న పరిశుభ్రతను ఎంతోప్రతిష్టాత్మకంగా,పాటించేవారు.అప్పట్లో ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు సిబ్బంది పనిచేస్తూ ఉండడంవల్ల అధికారులు ఉద్యోగులు సమస్యలు పరిష్కరించు కొనేవారు 2014 సంభందిత అధికారులు ఉద్యోగులు సిబ్బంది తో పనులు చేస్తూ ఉండేవారు. 2019 తదుపరి వైసిపి సర్పంచ్ లు పారిశుధ్య కార్మికుల కు భరోసా ఇచ్చే వారు లేక పోవడం వల్ల పారిశుధ్య పనులు నత్త నడకన నడిచాయని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినప్పటికీ పైకి ఎంతో ఆర్భాటం కనిపించినప్పటికీ ప్రజల్లో తమ విశ్వాసాన్ని నిలబెట్టుకో లేక పోయారన్న విమర్శలను ఎదుర్కొన్నారు.ప్రస్తుతం కలసపాడు నందు మండల పరిషత్ కార్యాలయం వీది రోడ్డు పక్కన ముసలరెడ్డి పల్లె రోడ్డుతో పాటు ఆక్కివారిపల్లె రాస్తా లోతెల్లపాడు రొడ్డు,సగిలేరు బ్రిడ్జి, పోరుమామిళ్ళ రోడ్డు పక్కనే దుర్గంధం వెదజల్లు తుందటం తో ప్రజలు భయాందోళనకు గుర వుతున్నారనే విమర్శలు ఎదుర్కొంటోన్నారు. ప్రస్తుత పాలక ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకొని ఇప్పటి కైన ప్రభుత్వాధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు

# త్రాగునీటి సమస్య తలెత్తకుండా ఇసుక రీచ్‌ను ఏర్పాటు చేయండి

## ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు, ప్రజాప్రతినిధులు




వేంపల్లె, మేజర్‌న్యూస్: వేంపల్లె ప్రజలకు, రైతులకు త్రాగునీరు, సాగునీటికి ఇబ్బందులు లేకుండా ఇసుక రీచ్ లను ఏర్పాటు చేయాలని ప్రజలు, ప్రజాప్రతినిధులు కోరారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో పులివెందుల ఆర్డీవో చిన్నయ్య సమక్షంలో ఎపి కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఇసుక రీచ్ పై పర్యావరణ ఏర్పాటుపై ప్రజాభి ప్రాయ సేకరణ ఏర్పాటు చేశారు. ఇసుక రీచ్ ఏర్పాటు చేస్తే త్రాగునీటి, సాగునీటికి ఇబ్బందు లు తలెత్తుతాయాని పలువురు పేర్కొన్నారు. ఇసుక రీచ్ ను ఏర్పాటు చేస్తే పాపాఘ్ని నదిలో దూరంగా ఏర్పాటు చేయాలని కోరారు. పాపాఘ్ని నదిలోని కప్పల మడుగు సమీపంలో ఏర్పా టు చేయాలని కోరారు. ఇప్పటికే పాపాఘ్ని నదిలో ఇసుకను భారీగా తరలించడం జరిగిందని వార్డు మెంబరు ముత్యాల ఆంజనేయులు పేర్కొన్నారు. ఇసుకను ఎక్కువగా తర లించడం ద్వారా పాపాఘ్ని నదిలో భూగర్భ జలాలు తగ్గిపోవడం జరిగిందని చెప్పారు. ప్రజల అభిప్రా యాలను తెలుసుకొనేందుకు ప్రజాభిప్రాయ సేకరణ పెట్టినట్లు ఆర్డీఓ చిన్నయ్య తెలిపారు. ప్రజల అభిష్టం మేరకు ఇసుక రీచ్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజలకు, ర్కెతులకు త్రాగునీరు, సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసు కొంటామని తెలిపారు. 17.013 హెక్టార్లలో ఇసుక తవ్వకాలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో తహశీల్దార్ హరినాథ్ రెడ్డి, వార్డు సభ్యులు గాలి హరి ప్రసాద్, ముత్యాల ఆంజనేయులు, భూగర్భ శాఖ అధికారులు, ప్రజలు, రైతులు, పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా ప్రగతి.. అదే పి-4 పాలసీ లక్ష్యం

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, మేజర్‌న్యూస్: ప్రభుత్వ, ప్రయివేట్, ప్రజల భాగస్వామ్యంతో ప్రతి ఇంటినీ ప్రగతి పథంలో నడిపించి.. అందరి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో.. రాష్ట్ర ప్రభుత్వం పి-4 పాలసీని అమలు చేస్తోందని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి.. రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా దూరం చేసే దిశగా.. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయనున్న పి-4 ప్రణాళికపై.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగా హాలు నుండి.. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి తోపాటు.. జేసీ అదితిసింగ్, జెడ్పి సీఈవో ఓబులమ్మ, సీపీవో హాజరతయ్య, కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.సీఎస్ విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో జీరో పావర్టీని సాధించే దిశగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న ఉగాది నాడు ప్రారంభించ తలపెట్టిన పి-4 (పబ్లిక్ పీపుల్ ప్రయివేట్ పార్ట్నర్ షిప్) పాలసీ అమలు పై గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు చేపట్టాల్సిన చర్యలపై ప్రణాళికలు రూపొందించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా జిల్లా జనాభాలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు అత్యంత ప్రాధాన్యతతో ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఎన్జీవోలు, ఎన్ఆర్ఐ లు, వ్యాపారస్తులు, స్థానిక నాయకులు వివిధ రంగాల నిపుణులను భాగస్వామ్యం, వారి నైపుణ్యం, వనరులు, మార్గదర్శకత్వాన్ని పంచుకోవడం ద్వారా పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో చేపట్టి అత్యంత విజయవంతంగా నిర్వహించిన.. "జన్మ భూమి" కార్యక్రమం స్ఫూర్తిగా జిరో పావర్టీ, పి-4, నియోజకవర్గ విజన్ ప్లాన్ ను ఒక సమిష్టి శక్తిగా అమలు చేయాలన్నారు. అందుకు సంబంధించి రాబోయే 30 రోజుల్లో, ప్రభుత్వం జీరో పావర్టీలో భాగంగా పి-4 విధానంపై అందరి ఆలోచనలు, అభిప్రాయాలను సేకరిస్తోందన్నారు. ప్రతి ఒక్కరి అవసరాలు, ఆకాంక్షలను ప్రతిబింబించే విధానాన్ని రూపొందించడంలో ప్రతి ఒక్కరు అంతర్భాగంగా చొరవ చూపాలన్నారు. ఈ ప్రణాళికలో భాగంగా ప్రజల నుండి అభిప్రాయాన్ని సేకరించడానికి పబ్లిక్ కన్సల్టేషన్ కోసం రూపొందించిన ప్రశ్నపత్రం సర్వేను ప్రణాళికా విభాగం రూపొందిస్తుందన్నారు. ఈ ప్రక్రియ ఫిబ్రవరి 7 నుండి 22వ తేదీ వరకు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈ సర్వేలో జిల్లా పౌరులను భాగస్వామ్యం చేసే లక్ష్యంగా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. స్వర్ణ ఆంధ్ర విజన్ 2047ను సక్రమంగా అమలు చేయడానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సమిష్టిగా కృషి చేస్తూ.. రానున్న 5 సంవత్సరాల కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలన్నారు.

# పేద కుటుంబానికి సహకారం

## రాష్ట్ర వైసీపీ నూర్ భాష అధ్యక్షులు రసూల్



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : మైదుకూరు నంద్యాల రోడ్డులోని వినాయక నగర్ లో నిరుపేద కుటుంబంలో విషాదం.. ఒక అన్న నలుగురు అక్క చెల్లెలు వీరికి గతంలోని తల్లిదండ్రులు కాలయాపన చేశారు ఈ రోజు అన్న షేక్షా గుండె పోటుతో మరణించాడు. ఆడ పిల్లలకు ఏం చేయాలో దిక్కు తోచని పరిస్థితి పెద్దలు ఎవ్వరు లేక దహనకాండకు డబ్బులు లేక ఏమి చేయాలో తెలియని పరిస్థితి అదే వీధికి చెందిన పలు పెద్దలు దాతలు ఆర్థిక సహాయం చేయగా ఈ విషయం తెలిసిన రాష్ట్ర వైసీపీ నూర్ భాష అధ్యక్షులు ఓతూరురసూల్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకొని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ తమ వంతు సహాయంగా పదివేల రూపాయలు నగదు అందించినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ నూర్ భాషా డెవలప్మెంట్ సంఘ చైర్మన్ మైదుకూరు నూర్ భాషా సంఘం అధ్యక్షులు సంఘ సభ్యులు హోటల్ మస్తాన్ ఖాసింపిన మహబూబాబాద్ భాష తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా మున్సిపల్ విభాగం అధ్యక్షుడిగా బి.ఏ.ఖాజా సరైన వ్యక్తి

– ఘనంగా సన్మానించిన ఇంచార్జ్ నిస్సార్ అహ్మద్



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి నియోజకవర్గం మున్సిపల్ విభాగం అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన కౌన్సిలర్ బి.ఎ.ఖాజాను వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ గురువారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపాలో బిఏ ఖాజా ఎంతో చురుకైన యువ నాయకుడన్నారు.కౌన్సిలరుగా ప్రజలకు విశేషమైన సేవలు అందించారన్నారు.ఆయన సమర్ధతను గుర్తించి పార్టీ అధిష్టానంబాధ్యతలుఅప్పగించిందన్నారు.మున్సిపల్‌విభాగం బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన మాజీ సీఎం వైఎస్ జగన్,మాజీ మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి,ఇంచార్జ్ నిస్సార్ అహ్మద్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు. అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయని, మున్సిపాలిటీ పరిధిలో పార్టీని మరింత దృఢంగా చేయడమే లక్ష్యంగా పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నిమ్మనపల్లి జడ్పిటిసి ఆర్‌బరమణారెడ్డి,మదనపల్లి మండల కన్వీనర్ దండు కరుణాకర్ రెడ్డి, మున్సిపల్‌వైస్ చైర్మన్ జింక వెంకటాచలపతి,మున్సిపల్ కౌన్సిలర్ నరేంద్ర (నర్రి బాబాయ్) ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఈశ్వర్ నాయక్,ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రసాద్ బాబు,ముస్లిం మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ యూనిస్,నియోజకవర్గబూత్‌కమిటీఅధ్యక్షుడుఅనంతర మునిశేఖర, నియోజకవర్గ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు నాగరాజు,నాయకులు నరేంద్ర,చరణ్ యాదవ్,కొత్తపల్లి మహేష్ బాబు,చిప్పిలి మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

# ఎదోటి మురళీకృష్ణ,ఎదోటీ సీతమ్మ పెద్దకర్మకు హాజరైన ముక్కా సాయి వికాస్ రెడ్డి



**చిట్వేల్ మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు నియోజకవర్గం చిట్వేల్ మండలంకె కందులవారిపల్లి గ్రామానికి చెందిన ఎదోటి మురళీకృష్ణ మరియు ఎదోటి సీతమ్మ పెద్దకర్మకు హాజరై వాళ్ళ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన లికడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలొ గ్రామ ప్రజలు, ఎన్డీఏ కూటమి నాయుకులు పాల్కొన్నారు.

# మాజీ ఉపసర్పంచ్ ఇడగొట్టు సుబ్బన్నని పరామర్శించిన రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథనాయుడు

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గం చిట్వేలి మండలంలోని తుమ్మకొండ గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ ఇడగొట్టు సుబ్బన్న అనారోగ్యంతో ఇటీవల తిరుపతిని నందు చికిత్సతీసుకొని స్వగృహం నందు విశ్రాంతి తీసుకుంటుండగా స్వగృహం నందు పరామర్శించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడుతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు బంధుమిత్రులు పాల్గొనడం జరిగినది.



# పారిశ్రామిక ధోరణులు,ఉపాధి నైపుణ్యాలపై విద్యార్థులు దృష్టి సారించాలి

– మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో అతిథి ఉపన్యాసం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు కెరీర్ రెడీనెస్ అండ్ ఇండస్ట్రీ ఎక్స్‌పెక్టేషన్స్ పై అతిథి ఉపన్యాసం నిర్వహించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సునీల్ దేశ్‌పాండే,రీజినల్ మేనేజర్ – క్యాంపస్ సొల్యూషన్స్,(ఎస్.హెచ్.ఎల్) ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పాల్గొన్నారు.ఇది విద్యార్థులను పరిశ్రమ అంతర్దృష్టులు వృత్తిపరమైన విజయానికి అవసరమైన నైపుణ్యాలతో సన్నద్ధం చేయడమే లక్ష్యంగా ఈ కార్యకమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.ఈ సందర్భంగా సునీల్ దేశ్‌పాండే మాట్లాడుతూ విద్యార్థులు పరిశ్రమ ధోరణులు,ఉపాధి నైపుణ్యాలు మరియు విద్యా అభ్యాసం మరియు కార్పొరేట్ అంచనాల మధ్య అంతరాన్ని తగ్గించడానికి కావలసిన అంశాలపై దృష్టిపెట్టాలన్నారు.ఇండస్ట్రీ హైరింగ్ ట్రెండ్స్,ప్రీ–ఎంప్లాయ్మెంట్ అసెస్మెంట్స్,ఏఐ ఆధారిత నియామక వ్యూహాలు మరియు కెరీర్ డెవలప్మెంట్ టెక్నిక్స్ గురించి ముఖ్యమైన వివరాలను తెలియజేశారు.హైరింగ్లో ఏ.ఐ పాత్ర,స్కిల్స్ గ్యాప్ అనాలిసిస్ మరియు ఇండస్ట్రీ–స్పెసిఫిక్ కెరీర్ మార్గాలను విశదీకరించారు.అలాగే,రెజ్యూమ్ తయారీ,లింక్డ్ ప్రొఫైల్ ఆప్టిమైజేషన్, మాక్ ఇంటర్వ్యూలు ఆప్టిట్యూడ్ టెస్ట్ వ్యూహాలు వంటి అంశాలను వివరించారు.తద్వారా విద్యార్థులు తమ ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచుకోవడానికి మార్గనిర్దేశం అందించారు.నేటి పోటీ ప్రపంచంలో ఉద్యోగ మార్కెట్‌లో సాంకేతిక నైపుణ్యం,సాఫ్ట్ స్కిల్స్ అనుకూలత యొక్క ప్రాముఖ్యతను ఆయన విద్యార్థులకు వివరించారు.ఇంటర్న్‌షిప్‌లు మరియు ప్రాజెక్టుల ద్వారా బలమైన సాంకేతిక పునాది ఆచరణాత్మక అనుభవం కలుగు తాయని, కమ్యూనికేషన్ వ్యక్తుల మధ్య నైపుణ్యాలను పెంపొందిచు కోవాలన్నారు.కొత్త సాంకేతికతలు డైనమిక్ పని వాతావరణాలకు అనుగుణంగా ఉండే సామర్థ్యం, సమస్యపరిష్కారంనిర్ణయం తీసుకోవడంలో చురుకైన విధానం,సమయ నిర్వహణ మల్టీ టాస్కింగ్ సామర్థ్యాలపై విద్యార్థులు దృష్టిపెట్టాలన్నారు.ఈ కార్యక్ర మంలో విభాగాధిపతి డాక్టర్ గీతాదేవి, కో–ఆర్డినేటర్ దస్తగిరి బాష పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ పగటి కలలో విహరిస్తున్నారు

– ఒక్క అవకాశం ఇస్తే ఏపీని భ్రష్టుపట్టించారు – టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ విమర్శలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి,వైకాపా అధినేత వై.యస్. జగన్మోహన్ రెడ్డి త్వరలోనే తనలో 2.0 జగన్ ని చూస్తారని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ విమర్శించారు.గురువారం పట్టణంలోని స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు గల తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఒక అవకాశం ఇచ్చిన దానికి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. పోలవరం, అమరావతి, విశాఖ రైల్వేజోన్,విశాఖ స్టీల్ ప్లాంట్ తదితర ప్రధాన అంశాలను పక్కన పెట్టేసి రాష్ట్ర అభివృద్ధిని 20 ఏళు వెనక్కి నెట్టారని విమర్శించారు.వైకాపా పాలనలో సర్వం కోల్పోయిన రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చక్కదిద్దుతున్నారని కొనియాడారు. రాష్ట్రంలో గుంతలమయంగా మారిన రహదారులను యుద్ధప్రాతిపదికన మరమ్మతులుచేసినఘనత కూటమి ప్రభుత్వానిదేనని తెలిపారు.ఇక మదనపల్లి వైకాపా ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్ ఇటీవల నిమ్మనపల్లి మండలం,చల్లవారి పల్లెలో నిర్వహించిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో వైకాపా కార్యకర్తలను భయాందోళనలకు గురిచేస్తున్నారని, అక్రమ కేసులు పెట్టి వేధిస్తు న్నారని చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుపట్టారు. అక్రమ కేసులు,దాడులు,దౌర్జన్యాలు లాంటి విష సంస్కృతి వైకాపా పార్టీకే చెల్లుతుందన్నారు.క్రమశిక్షణకు మారుపేరు తెలుగుదేశం పార్టీ అని,ఆ దిశగా నడుచుకోవాలని సీఎం చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారన్నారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా సారథ్యంలో మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తోందని,విమర్శలు చేసే ముందు వాస్తవాలు గ్రహిస్తే మంచిదని హితవు పలికారు.

# అర్ధరాత్రి 12 గంటల వరకు హొటళ్లకు అనుమతి ఆర్థికాభివృద్ధికి సంకేతం

– తాజ్ హొటల్ గ్రూప్స్ యజమాని పఠాన్ ఖాదర్ ఖాన్ హర్షం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోఅర్ధరాత్రి 12 గంటల వరకు హొటళ్లు తెరుచుకునే అవ కాశం కల్పిస్తామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించడం హర్షణీని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,తాజ్ హొటల్ గ్రూప్స్ యజమానిపఠాన్‌ఖాదర్‌ఖాన్ పేర్కొన్నారు. దీనిపై గురు వారం ఆయన స్పందిస్తూఇటీవలఆంధ్రప్రదేశ్ హొటల్స్ అసోసి యేషన్ (ఏ పీహెచ్ఏ) కార్యనిర్వాహక కమిటీ రెండు రోజుల సమావేశంలో మంత్రి పాల్గొన్నరని,ఈ సందర్భంగాహొటల్‌రంగానికి ఊతమిస్తూ మంత్రి కీలక ప్రకటన చేశారని పఠాన్ ఖాదర్ ఖాన్ పేర్కొన్నారు.రాత్రి 12 గంటల వరకు హొటళ్లు తెరుచుకొనే ప్రతిపాదనకు ప్రభుత్వం సూత్రప్రా యంగా అంగీకరించిందని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారని తెలియజేశారు. పర్యా టక అభివృద్ధికి,హొటళ్ల రంగానికి సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీసిఎంపవన్‌కళ్యాణ్ ఊతమిస్తారని,పర్యాటక రంగాన్ని పరిశ్రమలు తీసుకొచ్చి హొటళ్లకు విద్యుత్తు,ఇతర రాయితీలు ఇచ్చి ప్రోత్సహిస్తామని చెప్పడం సంతోషమన్నారు.ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి,ఉపముఖ్యమంత్రి,రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ తదితరులకు రాష్ట్ర హొటల్స్ అసోసియేషన్ ద్వారా కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రమాదాలను నివారించేందుకు తప్పక హెల్మెట్లు వాడండి

– ఎంవిఐ వినోద్ కుమార్




**రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వాహనదారులు తప్పక హెల్మెట్లను వాడి ప్రమాదాల నుండి రక్షణ పొందండి అని రాజంపేట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ అన్నారు. అనంతరం పట్టణంలోని శ్రీ వశిష్ట డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ నారాయణ వర్మ ఆధ్వర్యంలో 36వ జాతీయ రహదారి భద్రతల మహోత్సవాలలో భాగంగా ప్రత్యేకంగా విద్యార్థులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెహికల్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక విద్యార్థినీ విద్యార్థులు తప్పక హెల్మెట్లను వాడాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను నెరవేర్చాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ముఖ్యంగా హెల్మెట్, ఇన్సూరెన్స్, ప్రాణం అనేవి అత్యంత ముఖ్యమైన వని వాటిని తప్పక పాటిస్తే ఎటువంటి ప్రమాదాలు దరి చేరవని ఆయన అన్నారు. ముఖ్యంగా విద్యార్థులతో హెల్మెట్లు పెట్టుకొని ర్యాలీ చేయాలని అనుకున్నాము, కానీ కొంతమంది విద్యార్థులకు హెల్మెట్లు లేనందువలన ఆ కార్యక్రమాన్ని వాయిదా వేశామని అన్నారు. ఎవరైనా వాహనాలు నడిపే ముందు భద్రతలను పాటించుకుంటే తప్పక జరిమానాలు భారీగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. అనంతరం కళాశాల యాజమాన్యం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ ను శాలువాతోపూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రేవతి, శ్రీను, శ్రీరాములు, ప్రభాకర్ ,మహేశ్వరి, కిరణ్ సురేష్ ,కోటేశ్వరరావు,రెడ్డేశ్వరయ్యతదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ లో పారదర్శకంగా రుణాలు మంజూరు చేయాలి: డివైఎఫ్ఐ



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన బిసి, ఓబీసీ కార్పొరేషన్ రుణాల మంజూరు కోసం వందలాది మంది నిరుద్యోగ యువత అప్లై చేసుకున్నారని వీటిలో పారదర్శకంగా ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణాలు మంజూరు చేయాలని జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్ తెలిపారు. గురువారం నాడు జమ్మలమడుగు ఎన్జీవో కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ యువత గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం నుండి రుణాల మంజూరు కోసం ఎదురు చూస్తూ వున్నారని అన్నారు. గతంలో పేరుకు కార్పొరేషన్లు వుండేవని, గడిచిన ఐదు సంవత్సరాలలో ఒక్క కార్పొరేషన్ ద్వారా యువతకు రుణాలు మంజూరు చేసింది లేదన్నారు. అయితే ఇప్పుడు ఆన్లైన్లో బిసి, ఓబీసీ లకు కార్పొరేషన్ ద్వారా బ్యాంక్ అనుసంధానంగా రుణాల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు అన్నారు. ఇప్పటికే రుణాల కోసం వేలల్లో దరఖాస్తులు చేసుకున్నారు అన్నారు. ప్రస్తుతం నోటిఫికేషన్లు లేవని ఉద్యోగాల భర్తీ ఇప్పటులో లేవని కనీసం రుణాల అయిన తీసుకొని చిన్నపాటి వ్యాపారాలు చేసుకోవడానికి యువతకు రుణాలు కాసింత ఉపయోగపడతాయని అన్నారు. అయితే రుణాల మంజూరు లో రాజకీయ జోక్యం నివారించి సెలెక్టెడ్ వ్యక్తులకే ఇస్తే ఏమి ఉపయోగకరం వుండదని అర్హులు నష్టపోతారు అన్నారు. అధికారులు పారదర్శకంగా ఇంటర్వ్యూలు జరిపి అర్హులైన అందరికీ రుణాలు మంజూరుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నాం అన్నారు. సమావేశంలో పట్టణ సహాయ కార్యదర్శి మహేష్ యాదవ్, నాయకులు సురేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

## సీడప్ చైర్మన్ దీపక్ రెడ్డి తో టిడిపి నాయకులు మర్యాదపూర్వక కలయిక



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : విజయవాడలో సీడప్ చైర్మన్ గున పాటి దీపక్ రెడ్డిని వారి నివాసంలో గురువారం మర్యాద పూర్వకంగా పులివెందుల టీడీపీ ఇంచార్జి మారెడ్డి రవీంద్ర నాథ్ రెడ్డి, వేంపల్లి మండల పరిశీలకులు అజ్జుగుట్టు రఘునాథ్ రెడ్డి, పులివెందుల టీడీపీ సీనియర్ నాయకులు మద్దూరి వెంకట రామిరెడ్డి కలవడం జరిగింది. వాటిలో భాగంగా పులివెందుల టిడిపి నాయకులతో పులివెందుల నియోజకవర్గం సంబంధించి పలు విషయాలను వారి దృష్టికి తీసుకువెళ్లారు అనంతరం వారు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం నుండి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పులివెందుల టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సాయినాధుని ప్రత్యేక పూజలు



పులివెందుల, మేజర్ న్యూస్ : పులివెందుల పార్నపల్లి రోడ్డు నందు కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో మాఘమాసం గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కలు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ మందిరం వార్షికోత్సవంలో పాల్గొన్న తులసి రెడ్డి



వేంపల్లి, మేజర్ న్యూస్: కుమ్మరాం పల్లె గ్రామం వద్ద వెలసిన శ్రీ కృష్ణ మందిరం ప్రథమ వార్షికోత్సవాన్ని నిర్వాహకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్, తులసి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ సమాజంలో దుర్మార్గం ఎక్కువై, సన్మార్గం తగ్గినప్పుడు దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం భగవంతుడు భూమిమీద అవతరిస్తాడన్నారు. ఆ అవతారాలే దశావతారాలాన్నారు.. ఇందులో కృష్ణావతారం 8వ అవతారమన్నారు. శ్రీకృష్ణుడు పూతన, చానూరుడు, కంసుడు, నరకాసురుడు, శిశుపాలుడు, దంతవక్త్రుడు మొదలగు దుర్మార్గులను సంహరించాడనీ కురుక్షేత్ర సంగ్రామంలో ధర్మపరులైన పాండవుల పక్షాన నిలిచారని కీర్తించారు. భగవద్గీత సమాజానికి శ్రీక్రిష్ణ పరమాత్మ ఇచ్చిన వరమని ఈ కృష్ణ మందిరం ద్వారా ఈ ప్రాంతం లో ఆధ్యాత్మిక భావాలు వ్యాప్తి చెందాలని తులసి రెడ్డి అన్నారు. ఈ వార్షికోత్సవంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, రమణ, నాగరాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ గ్రహీత నజి మున్నీసా

### అభినందించిన వీసీ



ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : వైవీయూ ఉర్దూశాఖ అకడమిక్ కన్సల్టెంట్ డా. నజి మున్నీసా నాజ్ ను ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి, ప్రధానా చార్యులు, ఇన్చార్జీ రిజిస్ట్రార్ ఎస్. రఘునాథరెడ్డి, శాఖాధిపతి ఆచార్య కె. రియాజున్నీసా ను అభినందించారు. డా. నజి మున్నీసా నాజ్ దిల్లీ ఉర్దూ వరల్డ్ లిటరరీ ఫోరం బెజ్మీ సుర్కిల్ ఆదాబ్ ఇంటర్నేషనల్ సయ్యద్ అబ్దుల్ హమీద్ గోల్డ్ మెడల్‌ను ఇటీవల అందుకున్నారు. ఈమె రచించిన రెండు పుస్తకాలు, వ్యాసాలు ఆ సంస్థ స్టడీ చేసి ఈమెకు బంగారు పతకం అందజేశారు. రచయితగా, కవిగా ఉర్దూ సాహిత్యంలో రాణిస్తున్నందుకు అధికారులు, సహ అధ్యాపకులు ప్రశంసించారు.

## ది నెక్ట్స్ సింగింగ్ యూత్ ఐకాన్, టైటిల్ గెలుచుకునేది ఎవరు

కడప, మేజర్‌న్యూస్ : తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరింత వినోదం అందించేందుకు సిద్ధమైంది. ఆరంభం నుంచి మనసుని హత్తుకునే పాటలు, అద్భుతమైన ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు పాపులర్ షో సరిగమప సీజన్ 16– ది నెక్ట్స్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలేకు చేరుకుంది. మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తూ అత్యంత ప్రేక్షకాదరణతో కొనసాగుతున్న సరిగమప 16 సీజన్ చివరి అంకానికి చేరుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగచైతన్య, సాయిపల్లవిలు హాజరవుతారు. ఈ సీజన్కి ప్రముఖ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వివరిస్తుండగా ప్రముఖ సంగీత దర్శకుడు కోటి, జైశ్రీ శైలజ, పాటల రచయిత కాసర్ల శ్యామ్ నిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారు. అంతేకాదు సీనియర్ నటి రాధ, హీరో విశ్వక్ సేన్ ఈ ఫినాలే ఎపిసోడ్కి హాజరై ఫైనలిస్ట్లో ఉత్సాహం నింపారు. ప్రముఖ గాయని మంగ్లీ ప్రత్యేక ప్రదర్శన ఇవ్వనున్నారు. రసవత్తరంగా సాగే ఈ గ్రాండ్ ఫినాలేలో ఫైనలిస్టులు పలు మ్యూజికల్ రౌండ్లలో పోటీపడి ప్రేక్షకులను అలరిస్తారు. ఈ గ్రాండ్ ఫినాలేలో గెలిచిన కంటెస్టెంట్ సరిగమప 16–ది నెక్ట్సింగింగ్ యూత్ ఐకాన్ టైటిల్తోపాటు పదిలక్షల నగదుని కూడా గెలుచుకోనున్నారు. హెూరాహెూరీగా సాగే ఈ సంగీత సమరంలో నిలిచి గెలిచేదెవరో తెలుసుకోవాలంటే తప్పకుండా చూడండి.

## ఘనంగా శ్రీ కృష్ణ మందిరం వార్షికోత్సవం



వేంపల్లి మేజర్ న్యూస్ : మండలం పరిధిలోని కుమ్మరాంపల్లి గ్రామం వద్ద గురువారం రోజున ఉదయం శ్రీ కృష్ణ మందిరం ప్రధమ వార్షికోత్సవం నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వాహకులు తిరుమలేష్ ఆహ్వానం మేరకు మాజీ ఎంపీటీసీ సభ్యులు జీవి రమణ శ్రీ కృష్ణుని దర్శించుకున్నారు. శ్రీ కృష్ణుని దర్శనం అనంతరం ఆయనకు ఆలయ పూజారి తీర్థ ప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో , భాను కిరణ్ రాయల్, పొతిరెడ్డి శివ, కోనేటి మహేశ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## ఉడకని అన్నంతో విద్యార్థులు అగచాట్లు - నిద్రమత్తులో విద్యాశాఖ అధికారులు

### సిపిఐ కార్యదర్శి ప్రసాద్ ఆవేదన



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి మధ్యాహ్నం భోజనం నాణ్యతగా వండకుండా చేస్తుంటే ఉన్నతాధికారులు నిమ్మకు నీలెత్తిన వ్యవహరించడం చాలా దుర్మార్గమైన విషయమని జమ్మలమడుగు సిపిఐ కార్యదర్శి ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం బీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల సందర్శించి ఉడకని అన్నం పై సంబంధిత హెడ్మాస్టర్ నాగరాజు గారితో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో నాణ్యతతో కూడినటువంటి భోజనం పెట్టాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అనేక సందర్భాల్లో చెప్పినప్పటికీ వంట నిర్వాహకులు గానీ పర్యవేక్షణ అధికారులు గానీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిన్నటి దినమున సురేష్ అనే నాలుగో తరగతి విద్యార్థికి కడుపునొప్పి తాళలేక ఆసుపత్రికి పోయి చికిత్స చేసుకున్న పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. పట్టణంలో అనేకచోట్ల పాఠశాలలో అన్నం వండకుండా ఎక్కడో వండి తీసుకొని వస్తున్నారని వారన్నారు. అసలే పేదరికంతో ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం తమ బిడ్డలకు నాణ్యమైన భోజనం ఇస్తుందని నమ్మకంతో చేర్పిస్తే వంట నిర్వాహకులు పై సంబంధిత హెచ్ఎం, ఎంఈఓ గాని పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనబడుతుంది అని వారన్నారు. వేలకు వేలు జీతాలు తీసుకొని సీఆర్పీలు ఆఫీసుకే పరిమితమయ్యారని. వారిపై సంబంధిత అధికారి పర్యవేక్షణ లోపిచ్చిందని స్పష్టంగా కనబడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సంబంధిత అధికారులు పాఠశాల భోజనం నిర్వాహకుల పైన సిఆర్పిల పనితీరు పైన సమగ్ర విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలనికోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నాగేంద్ర నవీన్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి వేగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

### కళాశాల చైర్మన్ సిపి రాజగోపాల్ రెడ్డి

కమలాపురం, మేజర్‌న్యూస్ : యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సిఎస్ఎస్ఆర్ డిగ్రీ అండ్ పిజి కళాశాల నందు 7,8 తేదీలలో రెండు రోజుల పాటు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని కళాశాల కరస్పాండెంట్ సివి రాజగోపాల్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లా డుతూ డిగ్రీ కళాశాల ఆవరణంలో యోగి వేమన యూనివర్సిటీ సహకారంతో బాల్ బ్యాడ్మింటన్, హ్యాండ్ బాల్, సాఫ్ట బాల్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్నారని, అదేవిధంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ రామ సుబ్బారెడ్డి నేతృత్వంలో ఈ క్రీడల పోటీలు జరుగు తాయి అని తెలిపారు.

## ప్లాస్టిక్ వాడకంపై ఉక్కుపాదం -మున్సిపల్ కమిషనర్ శేషఫణి

ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపారులు ప్లాస్టిక్ కవర్ల వాడకానికి స్వస్తి పలకాలని లేని పక్షంలో కేసులు నమోదు చేస్తామని మున్సిపల్ కమిషనర్ శేషఫణి అన్నారు. ఈ రోజు పట్టణంలోని పలు వ్యాపార దుకాణాలను స్వయంగా కమిషనర్ తమ సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా ఎనిమిది మంది దుకాణ యజమానులకు అపరాధ రుసుము విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్లాస్టిక్ ఎర్రగుంట్ల పట్టణంలో ప్లాస్టిక్ నిషేధంపై ప్రత్యేక చర్య తీసుకుంటున్నామని తానే స్వయంగా షాపులను తనిఖీ చేస్తామన్నారు. ఈ తనిఖీలో ప్లాస్టిక్ వాడకం కనిపిస్తే అధిక మొత్తంలో అపరాధ రుసుము తో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎర్రగుంట్ల పట్టణమును ప్లాస్టిక్ రహిత ఎర్రగుంట్ల తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులకు చదువే గొప్ప సంపద

### జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : విద్యార్థులకు చదివే గొప్ప సంపదని చదువుతూనే సమాజంలో ఉన్నత స్థాయిలో నిలవగలుగుతామని ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా చదువును ఇష్టంతో అభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించుటకు కృషి చేయాలని విద్యాజ్ఞానంతో విద్యార్థులు నవ సమాజ నిర్మాణానికి కృషి కృషి చేయాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సరస్వతి అన్నారు గురువారం నాడు స్థానిక బ్రహ్మంగారిమఠంలోని సమీకృత సాంఘిక సంక్షేమ వసతి గృహమునందు స్థానిక వార్డెన్ మునయ్య నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కలసపాడు పోరుమామిళ్ల బి.మఠం మండలం పదవ తరగతి విద్యార్థుల ప్రేరణ శిక్షణా తరగతులను ఉద్దేశించి ఏర్పాటుచేసిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా విచ్చేసి పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన స్టడీ మెటీరియల్ వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి విద్యను అభ్యసించి ఉత్తమ ఫలితాలను సాధించి అటు పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వారు విద్యార్థులకు గుర్తించారు ఈ కార్యక్రమంలో వార్డెన్లు బాలుడు విజయమ్మ వెంకటేశ్వరమ్మ లతోపాటు ఉపాధ్యాయులు వీరనారాయణ నారాయణస్వామి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రిమ్స్ ఆవరణంలో సత్వర చికిత్స, జిల్లా బాల భవిత కేంద్రము తనిఖీ

### ఫిబ్రవరి 10 నుండి ఫిబ్రవరి 24 వరకు ఇంటింటి న్యాయ ప్రచారము






కడప, మేజర్‌న్యూస్ : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా గౌరవ శ్రీమతి జి.శ్రీదేవి, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు రిమ్స్ ఆవరణలో గల "జిల్లా సత్వర చికిత్స కేంద్రము ను టీం సభ్యులతో విజిట్ చేసి న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టినప్పటి నుండి 18 సంవత్సరాల లోపు గల పిల్లలకు పుట్టుకతో వచ్చే ఎదుగుదల లోపాలకు సంబంధించిన పిల్లల తల్లిదండ్రులు ఇలాంటి చికిత్స సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలి, ఇందుకోసం గౌరవ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఇంటింటి ప్రచారాన్ని ఫిబ్రవరి 10వ తేదీ నుండి ఫిబ్రవరి 24వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఈ ఇంటింటి ప్రచారంలో గౌరవ జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ వారు 11 టీంలను ఏర్పాటు చేయడం జరిగినది. ఇందులో ప్యానల్ న్యాయవాదులు పారా లీగల్ వాలంటరీలు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు అంగన్వాడి వర్కర్లు వైద్యాధికారులు భవితా సెంటర్ నిర్వాహకులు పాల్గొంటారు. "కడప రిమ్స్ ఆవరణంలో గల జిల్లా సత్వర చికిత్స కేంద్రము / జిల్లా బాల భవిత కేంద్రము ఎన్నో సదుపాయాలు గల ఈ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలి, ప్రత్యేక పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి, ప్రస్తుత సమాజంలో ప్రత్యేక పిల్లలు కూడా ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారు, వీరి కోసం గౌరవ జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024, జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ (నల్సా) వారి మానసిక అనారోగ్యం ఉన్న వ్యక్తులు మరియు మేధో వైకల్యాలున్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు పథకం 2024 పథకములను ప్రవేశపెట్టినది, సద్వినియోగం చేసుకోవాలి, వికలాంగుల హక్కుల చట్టం 2016, మానసిక ఆరోగ్యం సంరక్షణ చట్టం 2017, జాతీయ మానసిక ఆరోగ్య విధానం 2014, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456, ఉచిత న్యాయ సహాయము మొదలగు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కడప మరియు ప్రొద్దుటూరు డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ అధికారి శ్రీరమేష్, ప్రోగ్రాం మేనేజర్ శ్రీ నవీన్ కుమార్, పీడియాట్రిక్ డాక్టర్ విష్ణు వందన, వైద్యులు సిబ్బంది, పానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎం పవన్ ఆరోగ్యం మెరుగు పడాలని గండి ఆంజనేయస్వామికి పూజలు

### జనసేన పార్టీ నేత డా దాసరి రవిశంకర్



వేంపల్లె మేజర్ న్యూస్ : ఉప ముఖ్య మంత్రి,జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆరోగ్యం మెరుగు పడేందుకు గండి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసినట్లు జనసేన పార్టీ పులివెం దుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ తెలిపారు గురువారం వేంపల్లి గండి ఆంజనేయ స్వామిని దర్శించు కున్న ఆయన మీడియాతో మాట్లాడారు గత రెండు రోజులుగా తమ పార్టీ అధినేత జ్వరం,వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న సంగతి తెలిసిందే నని చెప్పారు.వైద్యుల సలహా మేరకు విశ్రాంతి తీసుకుం టున్నట్లు తెలిపారు.పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆంజనేయ స్వామికి టెంకాయలు కొట్టి పూజలు చేశామని చెప్పారు.ఆయన నిండూ నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని.యదావిధిగా పాలనా యంత్రాంగంలో పాల్గొనాలని కోరుకుంటున్నామని చెప్పారు ఈ కార్యక్రమం లో వేంపల్లి మండల జనసేన యువ నాయ కుడు నాగ మల్లికార్జున, మహబూబ్ బాషా, ఆది తదితరులు పాల్గొన్నారని రవిశంకర్ తెలిపారు.

## వైవీయూ పీజీ మూడో సెమిస్టర్ పరీక్షా ఫలతాలు విడుదల

### ఉత్తమ ఫలితాలు సాధించారంటూ వీసీ ప్రశంస



కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :యోగివేమన విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలల ఎమ్మెస్సీ, ఎంఏ, ఎంకాం మూడో సెమిస్టర్ పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలి తాలు సాధించారని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం తమ చాంబరులో కులసచివులు ఆచా ర్య పి. పద్మ, పరీక్షల నియంతణ అధికారి ఆచార్య కెఎస్వీ కృష్ణారావుతో కలసి ఎమ్మెస్సీ, ఎంఏ, ఎంకాం గ్రూపులకు సంబంధించి ప రీక్షా ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఫలతాలను ఉపకులపతి విశ్లేషిస్తూ ఉత్తీర్ణత శాతం మెజార్టీ కోర్సుల్లో వంద శాతం, మిగిలినవాటిలో 90 శాతం రావడం ప్రశంసనీయమన్నారు. సకాలంలో ఫలితాలు విడుదల చేసిన పరీక్షల విభాగాన్ని ఆయన అభినందించారు. ఆచార్య కెఎస్వీ కృష్ణారావు మాట్లాడుతూ డిసెంబరులో సెమిస్టర్ పరీక్ష పూర్తయ్యాయని తెలిపారు. సకాలంలో పరీక్షా ఫలితాలు విడుదల చేశామన్నారు. విద్యార్థులు ఫలితాల కోసం వెబ్సైట్ ను సందర్శించాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సహ పరీక్షల అధికారులు డా. మమత కుమారి, డా.కనుసు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# అనంతరాజుపేటలో తుది దశకు చేరిన ఉద్యాన క్రీడలు



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని అనంతరాజుపేట ఉద్యాన కళాశాలలో గత రెండు రోజులుగా జరిగిన క్రీడలునేటితోముగుస్తున్నట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. ముఖ్యంగా కళాశాలలో నిర్వహిస్తున్న 11వ తేడా సాంస్కృతిక సాహిత్య పోటీలలో నేటితో తుది దశకు చేరినట్లు వారు పేర్కొన్నారు. అయితే శుక్రవారం ముగింపు కార్యక్రమంలో గెలుపొందిన క్రీడాకారులకు వి సి డాక్టర్ గోపాల్ అధ్యక్షతన బహుమతులు ప్రశంస పత్రాలు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ పోటీలలో శుక్రవారం కబట్టి ,బ్యాట్మెంటన్, త్రో బాల్, వాలీబాల్ ,టేబుల్ టెన్నిస్, పరుగు, హై జంప్ పోటీలు నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. ఇందులో హై జంపులో లక్ష్మీ హారిక, ఎల్ అనూష, ఏ లక్ష్మి, మొదటి మూడు స్థానాలలో వీరు గెలుపొందారు. బాలుర డిస్కస్ లో రాహుల్ ,శరత్‌చంద్ర, పృధ్వీరాజ్ మొదటి మూడు స్థానాలను విజయం సాధించారు. 400 మీటర్ల బాలుర పోటీలలోసిద్ధార్థఅనిల్‌కుమార్, సాగర్, గెలపొందగా, బాలికల 400 మీటర్ల పరుగులో అనూష, ఎం సమీరా మొదటి మూడు స్థానాలు గెలిపించారు. వీరికి శుక్రవారమున మేమంటోలు సర్టిఫికెట్లను అందజేయనున్నట్లుసంబంధిత అధికారి పేర్కొన్నారు.

## ద్విచక్ర వాహన షోరూమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కలికిరి మేజర్ న్యూస్ :** స్థానిక మండల కేంద్రంలోని కలకడ రోడ్డు నందు కతిబ్ ఆటోమొబైల్స్ ద్విచక్ర వాహన షో రూమ్ ను నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాల షోరూంను కలికిరిలో ప్రారంబించడం శుభ పరిణామం అని గడి గయాజ్ వారి కుటుంబం మొత్తం కూడా ద్విచక్ర వాహన షో రూమ్ లోనూ,రిపేరిలోనూఅత్యంతఅనుభవంకలిగినవారినికస్టమర్లను చేరదీయడం లో ఆ కుటుంబానికి మంచి అనుభవం ఉన్నదని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నిజాముద్దీన్, వాటర్ షెడ్ రవి యాదవ్, టీచర్ బాబు రెడ్డి, ఖాసీం, షావుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ వైర్లు చోరీ ముగ్గురు అరెస్ట్

**చిన్నమండెం మేజర్‌న్యూస్ :**మండలంలోని కేసాపురం గ్రామంలో మంగళ వారంరాత్రి పొలాల్లో ఉన్నటువంటి బోర్ల వద్ద కరెంటు మోటార్ వైర్లు దొంగతనం చేస్తుండగా పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు మదనపల్లి నియోజకవర్గంలోని నక్కలదిన్నె చెందిన శ్రావణి వేంపల్లి మండలానికి చెందిన గంగాధర్ అదే మండలానికి చెందిన వరాలయ్య వీరు ముగ్గురు మదనపల్లి నుండి వస్తు ఈ దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు వీరిని మరిన్ని వివరాల కొరకు స్టేషన్లో విచారణ చేపడుతున్నట్లు కూడా వారు తెలిపారు



## వ్యవసాయపనిముట్ల టెండర్‌కు దరఖాస్తు చేసుకోండి

**రాయచోటి,రూరల్ మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా నందు పట్టు రైతులకు సరఫరా చేయుటకు అవసరమైన వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు(సీకేచర్స్ ,పవర్ స్ప్రేయర్ , చేతి /బ్యాటరీ ద్వారా ఉపయోగించే స్ప్రేయర్స్ , షూట్ క్రషింగ్ మిషన్స్ , షూట్ హార్వెస్టర్స్ / బ్రష్ కట్టర్లు , పవర్ టిల్లర్లు, పవర్ వీడర్లు కొనుగోలు చేయుటకు ఉత్పత్తిదా రుల నుండి సీల్డ్ టెండర్లు కోరుతున్నట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ మరియు జిల్లా కొనుగోలు కమిటీ చైర్మన్ ఆదర్శ్ రాజేంద్రన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు . పూర్తి వివరములు కొరకు జిల్లా పట్టు పరిశ్రమ శాఖ, రాయచోటి, అన్నమయ్య జిల్లా వారి సెల్ నెంబర్ : 9966153900 నకు కార్యాలయపు పని వేళల్లో సంప్రదించవచ్చునని తెలిపారు. గడువు తేదీ ఈ నెల 6 నుండి 13వ తేదీన మధ్యాహ్నం 3.00గంటల లోగా టెండర్లు దాఖలు చేయవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్ పనులను పరిశీలించిన గుంతకల్ డీఎన్ అభిరామ్



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు రైల్వే స్టేషన్ ముఖ ద్వారం, రామయ్యపురం ఎల్ 87 రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్ నిర్మాణ పనులను గురువారం గుంతకల్ డిఆర్‌యుసిసి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డితో కలసి గుంతకల్ అభిరామ్ పరిశీలిం చారు ఈ సందర్బంగా గతంలో ముఖ ద్వారం, రామాయ్య పాలెం ఎల్ 87 సమస్యలను పరిస్కారించాలని తల్లెం భరత్ కుమార్ రెడ్డి. జిఎం ,డిఆర్ఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు స్పందించిన డి ఎన్ అభిరామ్ త్వరతిగతిన ఈ పనులను పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలోబుడుగుంట పల్లి సర్పంచ్ చంద్రశేఖర్, కోడూరు సర్పంచ్ బుడిగిశివయ్య,మాజీఏపీటూరిజందైరక్టర్‌మందలనాగేంద్ర, శ్రీనివాసులు, ఫరూక్,శంకరయ్య, కాంట్రాక్టర్ నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విష ప్రభావముతో పదివేల చేప పిల్లలు చనిపోవడంతో పోలీసులకు ఫిర్యాదు

**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** చిన్నమండెం మండలంలోని బోనుమూల నాగూరులపల్లిలో కుమ్మరి కులానికి చెందిన నాగమణి ఆంజనేయులకు సంబంధించినటువంటి బావిలో విష ప్రభావముతో చేపలు మృతి చెందినట్లు వారు పోలీసులకు అనుమానాస్పద గుర్తు తెలియని వ్యక్తులు విష ప్రభావం చేసినట్లు ఫిర్యాదు చేశారు గత ఆరు నెలల క్రితం వారి బావిలో పదివేల చేప పిల్లలను పెంచడం జరిగిందని భావిపై రక్షణగా వాలుకూడావేసినట్లువారుతెలిపారుబుధవారం బావి దగ్గరికి వెళ్లి చూడగా సేవలుచనిపోయి నేలపైకి తేలి నట్లు వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు ఈవిషయంపైవిచారణ చేపడతామని పోలీస్ తెలిపినట్లు వారు తెలిపారు.



